జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన దినపత్రికలో
జన్మదిన శుభాకాంక్షలు ....ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు...
కోర్టు నోటీసులు/పబ్లిక్/ కంపెనీ నోటీసులు
మొదలగు ప్రకటనల కోసం
☏ 8886022523,9000621111
9948725373
నెంబర్లలో సంప్రదించగలరు

సంపుటి 7 సంచిక 201 | హైదరాబాద్, అక్టోబరు 02 సోమవారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# అంబేద్కర్, పూలే ఆశయాలే..

# మాస్టర్ కీ ఛానల్ లక్ష్యం

## స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు








హైదరాబాద్, అక్టోబర్ 01, ప్రజాపాలన ప్రతినిధి :అంబేద్కర్, పూలే ఆశయాలే మాస్టర్ కీ ఛానల్ లక్ష్యాలని, రాజ్యాధికారం కోసం బహుజనుల గొంతుకవుతుందని పూలే , అంబేద్కర్ రాజ్యాధికార సమితి నేషనల్ ఛైర్మన్ స్నేహ సంస్థల చైర్మన్ డాక్టర్ కటికల శివ భాగ్యారావు ఐఆర్ఎస్, విఆర్ఎస్ అన్నారు. ఆదివారం హైదరాబాద్ లక్డికాపూల్ లోని డిక్కీ కార్యాలయం లో మాస్టర్ కీ చానెల్ జనరల్ బాడి సమావేశంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆశయాలు అందరికీ ఉంటాయని, వాటిని అమలు పరచడం కోసం కృషి చేస్తేనే ప్రతిఫలం వస్తుందన్నారు. ఆశయాలు నెరవేర్చడం అంటే ఉరి కంభం ఎక్కడం కంటే కష్టమైన పని అని ఆనాడే అంబేద్కర్ చెప్పారన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలలో మీడియాను మొత్తం ఒక కులానికో, మతానికో అనుబంధంగా ఉండేలా పరిమితం చేశారని, పేద ప్రజల సమస్యలు , వాటి పరిష్కారం కోసం పాటుపడే మీడియా ఛానల్ ఒక్క మాస్టర్ కీ మాత్రమే అని అన్నారు. అగ్రకులాలకు పరిమిత మైన మీడియాను బహుజనులందరికి మాస్టర్ కీ అందుబాటులోకి తెచ్చిందన్నారు. బహుజనుల ఐక్యతకు, బహుజన సమస్యల పరిష్కారం కోసం మాస్టర్ కీ నిర్విరామంగా పనిచేస్తూనే ఉంటుందన్నారు. మాస్టర్ కీ ఛానల్ లో భాగస్వాములు అయిన వారు ఎవరూ నష్టపోకుండా చూసేందుకే షేర్ లను ఏర్పాటు చేసి పబ్లిక్ ఇష్యూ కి వెళ్ళామన్నారు. వికేంద్రీకరణ పద్దతిలో నియోజకవర్గాల వారీగా బహుజనులను యజమానులుగా చేస్తున్న ఏకైక ఛానల్ మాస్టర్ కీ అన్నారు. కోవిడ్ సమయంలో కూడా తట్టుకుని నిలబడిందని, ఈ బహుజన యజ్ఞం ఆగదని, ఇది మువ్మాటికీ నిరంతరంగా కొనసాగుతూనే ఉంటుందన్నారు.

### మన ఆలోచనా విధానం తోనే ఏదైనా సాధ్యం

మన ఆలోచన విధానాలతోనే ఏదైనా సాధ్యం అవుతుందని మాస్టర్ కీ ఛానల్ నూతన సిఈఓ నీలం రాంబాబు నాయుడు పేర్కొన్నారు. స్నేహ గ్రూప్ లో పనిచేయడం ఎంతో ఆనందంగా ఉందన్న ఆయన మీడియా అంటే ఫోర్త్ ఎస్టేట్ గా అందరికి సుపరిచితమే ఐనా మిగతా మూడు స్థంబాలు పటిష్టంగా(మిగతా 5లో..)

# తెలంగాణకు పసుపు బోర్డు, గిరిజన విశ్వవిద్యాలయం

## బిఆర్ఎస్, మజ్లిస్‌లు ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి: మోదీ



హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్రంలో పసుపు బోర్డు, గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రకటించారు. తెలంగాణ పసుపు రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కరోనా తర్వాత పసుపు గొప్పదనం ప్రపంచానికి తెలిసిందని, పసుపుపై పరిశోధనలు పెరిగాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం మహబూబ్‌నగర్‌లో ఆదివారం పర్యటించిన మోడీ.... రూ. 13,500 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం జరిగిన ప్రజాగర్జన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో రూ. 900 కోట్లతో సమ్మక్క-సారక్క ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. హైవేల నిర్మాణంతో అన్ని రాష్ట్రాలతో తెలంగాణ అనుసంధానం పెరిగిందన్నారు. దేశంలో నిర్మించే ఐదు టెక్స్‌టైల్ పార్కుల్లో తెలంగాణకు ఒకటి కేటాయించామని, హన్మకొండలో నిర్మించే టెక్స్‌టైల్ పార్క్‌తో వరంగల్, ఖమ్మం ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. తెలంగాణలోని బిఆర్ఎస్ సర్కారు స్టీరింగ్ మజ్లీస్ చేతిలో ఉందని విమర్శించారు. అవినీతి, కమీషన్లకు పేరుగాంచిన ఆ రెండు కుటుంబాలూ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని దుయ్యబట్టారు. బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీలు ప్రయివేటు లిమిటెడ్ కంపెనీల మాదిరిగా ప్రభుత్వాన్ని నడుపుతున్నాయని విమర్శించారు. ఆ కంపెనీలో డైరెక్టర్, మేనేజర్, సెక్రటరీ అన్ని పదవులూ ఆ కుటుంబ సభ్యులవేనని ఎద్దేవా చేశారు. కొన్ని అవసరాల కోసం కొందరిని సహాయకులుగా నియమించుకున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపిలు కె.లక్ష్మణ్, బండి సంజయ, ఎమ్మెల్యేలు ఈటల రాజేందర్, రఘునందన్ రావు, మాజీ మంత్రి డికె అరుణ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ అంటే నమ్మకం, మోదీ అంటే అమ్మకం

**నాడు రామగుండం వచ్చి సింగరేణి కాపాడుతానన్న మోడీ 4 గనులు ప్రైవేట్ చేసిండు**

**అభివృద్ధి చేయని కాంగ్రెస్ వాళ్లు మళ్లీ అవకాశం ఇవ్వమంటున్నారు**

**వారెంటు లేని కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోవద్దు**

**వాళ్లు ఇచ్చే పైసలు తీసుకొని టిఆర్ఎస్ కు ఓటెయ్యాలి**

**60 ఏళ్లుగా జరగని పని చెన్నూరులో ఐదేళ్లలో పూర్తి చేశాం**

**ప్రగతి పథంలో సింగరేణి, 9 ఏళ్లలో 2700 కోట్ల బోనస్ కార్మికులు అందుకుంటున్నారు.**

**1658 కోట్లతో చెన్నూరు ఎత్తిపోతల పథకం పూర్తి చేసి రైతులను ఆదుకుంటాం**

**మందమర్రి క్యాతన్‌పల్లి బహిరంగ సభలో మంత్రి కేటీఆర్**

> **కాంగ్రెస్ ఇప్పుడు ఆరు గ్యారెంటీలు అంటూ వస్తోంది. 60 ఏళ్ళుగా అధికారంలో ఉండి పని ఎందుకు చేయలేదు. గుడ్డి గుర్రాల పండ్లతోమేరా.. ? మీ పాలనలో జరగని పని చెన్నూర్ లో ఐదేళ్లలో జరిగింది. నాడు రామగుండం వచ్చి సింగరేణి కాపాడుతానన్న నరేంద్ర మోడీ గనులను ప్రైవేటు చేసిండు. కాంగ్రెస్ వాళ్లు స్కాములు చేస్తే, నరేంద్ర మోడీ సింగరేణి అమ్మేస్తాడు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి జరుగుతది .:- మంత్రి కేటీఆర్.**





మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 1, ప్రజా పాలన: అభివృద్ధి సంక్షేమం దిశగా తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళుతుందని, కెసిఆర్ అంటే నమ్మకం అని మోదీ అంటే అమ్మకం అంటూ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. ఆదివారం చెన్నూరు నియోజకవర్గం లోని మందమర్రి, క్యాతన్ పల్లి మున్సిపాలిటీలలో విస్తృతంగా పర్యటించిన ఆయన రూ. 312కోట్ల 96 లక్షల తో చెపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఆద్వర్యంలో మందమరి, క్యాతన్ పల్లిలలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడారు. 60 ఏళ్లలో జరిగిన అభివృద్ధి చెన్నూర్ లో ఐదేళ్లలోనే జరిగిందని పేర్కొన్న మంత్రి, పంజాబ్ హర్యానా రాష్ట్రాలను తలదన్నేలా తెలంగాణ రాష్ట్రంలో వరిపండిస్తున్నారని అన్నారు. వరి పంట కాకుండా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు చూడాలని అన్నారు . ఆయిల్ పామ్ పంటల ద్వారా రైతులకు లాభం జరుగుతుందని నేడు ఇతర దేశాల నుండి పామాయిల్ దిగిన చేసుకుంటున్నాం అని గుర్తు చేశారు. వంటనూనె లు దిగుమతి చేసుకుంటున్న మనం , ఆయిల్ పామ్ సాగు ద్వారా నూనె ఎగుమతి చేసుకునేలా ఎదగాలని కోరారు. చెన్నూరులో 1658 కోట్లతో ఎత్తిపోతల పథకం పూర్తి చేసి ఇక్కడ రైతులకు సాగునీరు అందిస్తామని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రామగుండం వచ్చి సింగరేణి కాపాడుతానని చెప్పి, డిల్లీ కి పోయినాక 4 సింగరేణి బొగ్గు గనులు ప్రైవేట్ చేసిండని విమర్శించారు.

(మిగతా 2లో..)

# బీజేపీ కీలక సమావేశం..

## ఖరారు కానున్న 2 రాష్ట్రాల అభ్యర్థులు




(మిగతా 5లో..)

# కేసీఆర్‌ను వెంటనే గద్దె దించాలి : రేవంత్ రెడ్డి



హైదరాబాద్: టీఎస్పీఎస్సీ నియామకాల్లో అవకతవకలపై ఉద్యమిస్తూనే ఉన్నామని టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం నాడు సోమాజీగూడా ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతూ..” టీఎస్పీఎస్సీని ప్రభుత్వం రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చుకుంది. రాజకీయాల్లో పదవులు ఇవ్వలేని వారికి బోర్డు సభ్యులుగా నియమించారు. గుమస్తా స్థాయి లేని వారు గ్రూప్-1 పరీక్ష ఎలా నిర్వహిస్తారు? పేపర్ లీకేజీ జరిగినప్పుడే టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేసి అర్హులను నియమిస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదు. నియామకాలు చేపట్టాల్సిన బోర్డులోనే శాశ్వత నియామకాలు లేవు. ఈ నిర్లక్ష్యానికి కారణం సీఎం కేసీఆర్ కాదా? అవకతవకలపై ఐటీ మంత్రినని చెప్పుకుంటున్న కమీషన్ల తారక రామారావు ఏం సమాధానం చెబుతారు? అయ్యకు కాళేశ్వరం.. కొడుక్కు టీఎస్పీఎస్సీ.. కవితకు సింగరేణి ఏటీఎంగా మారాయి. టీఎస్పీఎస్సీ అవకతవకల మూలాలు సీఎంవో అధికారులు రాజశేఖర్‌రెడ్డి, లింగారెడ్డిని ఎందుకు అరెస్టు చేయలేదు. బోర్డును రద్దు చేయకుండా ప్రభుత్వం మొండిగా గ్రూప్-1 పరీక్ష నిర్వహించింది. (మిగతా 2లో..)

bahujan bazaar

బహుజన బజార్
www,bahujanbajaar.in



మిత్రులందరికీ జై భీం,

మన పోరాట యోధురాలు ఝల్‌కరీ భాయీ చరిత్రను వక్రీకరించి ఝాన్సీలక్ష్మీబాయి చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనికి కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం. అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరులో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజనవాదం వెనుకబడుతున్న విషయం కూడా మన అందరికి తెలుసు.

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు ఆర్డరు చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం. పుస్తకాలను కొనండి, చదవండి, హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.

లాభాలు

బహుజన బజార్‌లో పుస్తకాలు కొనండి, చదవండి, చదివించండి. హాస్టల్ పిల్లలకు బహుమతిగా ఇవ్వండి

ఉచితం: రూ.1000/- తో సభ్యత్వం తీసుకున్న వారికి సంవత్సర కాలంలో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం.
రూ.500/- లకు పైన కొనుగోలు చేసే పుస్తకాలపై రవాణా ఖర్చులు ఉచితం.

ప్రతి యొక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హాస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి బహుజనాభివృద్ధి తోడ్పడండి.

జై భీం, జై పూలే, జై బహుజన

డాక్టర్ కె.శివ భాగ్యారావు బహుజన IRS-vrs
చైర్మన్, స్నేహ గ్రూప్

## భారీ సంఖ్యలో ప్రజా గర్జన సభకు చేవెళ్ల బిజెపి నాయకులు



చేవెళ్ల: (ప్రజాపాలన) :చేవెళ్ల నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్ రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం నుండి ఆదివారం బిజెపి నిర్వహించిన పాలమూరు ప్రజా గర్జన సభకు బిజెపి సీనియర్ నాయకులు వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బిజెపి నాయకులతో కలిసి భూత్పూర్ లో నిర్వహించిన సభకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలో ఈ సభ కు బిజెపి నాయకులు అభిమానులు చేరుకోవడం జరిగిందని,వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం కేంద్రంలో బిజెపి గెలుపొందుతుందని,ఈ సభకు చేరుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

## కేసీఆర్‌ను వెంటనే గద్దె దించాలి : రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు. పరీక్షలు సక్రమంగా నిర్వహించకపోవడం వల్లే ఈ పరిస్థితి. తక్షణమే టీఎస్పీఎస్సీ బోర్డును రద్దు చేయాల్సిన బాధ్యత సీఎంపై లేదా? టీఎస్పీఎస్సీ పరిణామాలపై సీఎం కేసీఆర్ ఎందుకు సమీక్ష చేయలేదు? ఈ ప్రభుత్వం విద్యార్థి, నిరుద్యోగుల నమ్మకాన్ని కోల్పోయింది. త్యాగాల పునాదులపై గద్దెనెక్కిన కేసీఆర్... నిరుద్యోగులను పట్టించుకోవడంలేదు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జాబ్ క్యాలెండర్ ప్రకారం నియామకాలు చేస్తాం. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తాం. కోదండరాం నేతఅత్వంలో ముందుండి తుది దశ తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలి. తుది దశ తెలంగాణ ఉద్యమం తెలంగాణకు శాశ్వత పరిష్కారం చూపుతుంది" అని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

## పట్టపగలే మహిళ దారుణ హత్య

శంకరపట్నం అక్టోబర్ 01 ప్రజాపాలన రిపోర్టర్: హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలం బీమ్ పల్లి కి చెందిన గుండారపు ప్రమీల తన తండ్రి కొమురయ్య అనారోగ్యం బారిన పడడంతో తల్లిగారి గ్రామమైన శంకరపట్నం మండలం అరకండ్ల గ్రామానికి 3 రోజులా క్రితం వచ్చింది. ఆదివారము నాటు వైద్యానికి వెళ్లిన ప్రమీల(55)ను నమ్మబాలికి ఆటోలో తాడికల్ గ్రామంలోని శివాలయానికి తీసుకొచ్చి కత్తితో పొడిచి హత్య చేసినట్లుగా, మేడలో ఉన్న బంగారాన్ని ఎత్తుకెళ్లినట్లుగా పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# మంత్రి కెటిఆర్ ను కలిసిన టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

### ఇండ్ల స్థలాల జిఓ విడుదలపై హర్షం



మంచిర్యాల బ్యూరో, అక్టోబర్ 01, ప్రజాపాలన: జిల్లాలో పనిచేస్తున్న అర్హులైన విలేఖరులందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయించాలని ప్రభుత్వం జిఓ ఇచ్చిన నేపథ్యంలో రాష్ట్ర ఐటి మంత్రి కేటిఆర్ ను టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు తొట్ల మల్లేష్ యాదవ్, గోపతి సత్తయ్య లు ఆదివారం క్యాతన్ పెల్లి లోని ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ ఇంటివద్ద మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా విలేకరులు ఇండ్లు లేక అద్దె ఇంట్లో ఉంటున్నారని, తెలంగాణ ప్రభుత్వం విలేకరుల కు ఇండ్లు, ఇంటి స్థలాలు ఇవ్వడం సంతోషం గా ఉందని తెలిపారు. జివోను వీలైనంత త్వరగా అమలయ్యే లా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన మంత్రి కేటిఆర్ విలేకరుల సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాజేష్ పాల్గొన్నారు.

**టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్ష , కార్యదర్శులను అభినందించిన విలేకరులు**

టిడబ్ల్యూజెఎఫ్ నాయకుల పోరాటం, ప్రభుత్వ విప్ చెన్నూర్ ఎమ్మెల్యే బాల్క సుమన్ చొరవతో మంచిర్యాల జిల్లాలోని జర్నలిస్ట్ లకు ఇండ్లు, ఇళ్ళ స్థలాల పంపిణీ కై ప్రభుత్వం స్పందించిన నేపథ్యంలో ఆదివారం ఆసంఘం అధ్యక్షులు తొట్ల మల్లేష్ , కార్యదర్శి గోపతి సత్తయ్యలకు పుష్ప గుచ్ఛం అందజేసి, ఆసంఘం కేంద్ర కమిటీ సభ్యులు కామెర వెంకటస్వామి, తోటి విలేఖరులు వారిని అభినందించారు. ఈ సందర్భంగా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర కమిటీ చూసనల మేరకు అనేక పోరాటాలు చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఇండ్ల స్థలాలు, ఇండ్ల కేటాయింపులో అర్హులైన జర్నలిస్టు లందరికీ న్యాయం జరిగేలా అధికారుల దృష్టికి, అదేవిధంగా ప్రభుత్వ విప్ దృష్టి కి తీసుకొని వెలతామని పేర్కొన్నారు. జిల్లా నాయకత్వం ద్వారా చెపట్టే ప్రతీ పోరాటం లో భాగస్వాములవుతున్న జర్నలిస్టు లందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## భారీ సంఖ్యలో ప్రజా గర్జన సభకు చేవెళ్ల బిజెపి నాయకులు

**చేవెళ్ల నియోజకవర్గం బిజెపి సీనియర్ నాయకులు వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్..**



చేవెళ్ల అక్టోబర్ 01 (ప్రజాపాలన): రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం నుండి ఆదివారం బిజెపి నిర్వహించిన పాలమూరు ప్రజా గర్జన సభకు బిజెపి సీనియర్ నాయకులు వర్రీ తులసి రామ్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో బిజెపి నాయుకులతో కలిసి భూత్పూర్ లో నిర్వహించిన సభకు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... అనుకున్న దానికంటే ఎక్కువ సంఖ్యలో ఈ సభ కు బిజెపి నాయకులు అభిమానులు చేరుకోవడం జరిగిందని,వచ్చే ఎన్నికల్లో రాష్ట్రం కేంద్రంలో బిజెపి గెలుపొందుతుందని,ఈ సభకు చేరుకున్న ప్రతి ఒక్క కార్యకర్తకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు.

# కెసిఆర్ అంటే నమ్మకం, మోదీ అంటే అమ్మకం

(మొదటి పేజీ తరువాయి)

ఇంకా 60ఎళ్ళుగా అభివృద్ధి చేయని కాంగ్రెస్ వాళ్లు మళ్లీ అవకాశం ఇవ్వమంటున్నారని , వారెంటు లేని కాంగ్రెస్ పార్టీ వాళ్ల ఆరు గ్యారెంటీలు నమ్మి మోసపోవద్దని అన్నారు. స్కాం లు చేసే కాంగ్రెస్ వాళ్లకు అధికారం ఇస్తే ఆకాశంలోని హెలికాప్టర్ల ను మొదలుకుని భూగర్భ వనరుల వరకు దోచుకుంటారని అన్నారు. సింగరేణి ప్రగతి పథంలో దూసుకు పోతుందని, 9 ఏళ్లలో 2700 కోట్ల బోనస్ గా కార్మికులు అందుకుంటున్నారని తెలిపారు.

**312.96 లక్షల అభివృద్ధి పనులు ప్రారంభం.**

రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలలో 312కోట్ల 96 లక్షల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మందమర్రి మున్సిపాలిటీలో ని మందమర్రి మండలం శంకరపల్లి వద్ద నిర్మించే పామాయిల్ ఫ్యాక్టరీ భూమి పూజ చేశారు.

40 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో 13 వేల గృహాలకు త్రాగునీరు అందించేందుకు మిషన్ భగీరథ (అర్బన్) ప్రారంభోత్సవం , 29.68 కోట్లహా రూపాయలతో మందమర్రి పట్టణంలో నిర్మించిన 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం, 25 కోట్ల రూపాయలతో ప్రత్యేక నిధులతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ. మున్సిపల్ శాఖ నుండి మంజూరైన 20 కోట్ల రూపాయలతో మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ. రామకృష్ణాపూర్ – మందమర్రి పట్టణాల మధ్యలో కాళీ నగర్ వద్ద 8 కోట్ల రూపాయలతో పాలవాగుపై నిర్మించే వంతెనకు భూమి పూజ. 3.30 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో నూతనంగా నిర్మించిన సెంట్రల్ లైటింగ్ ప్రారంభోత్సవం. 2 కోట్ల రూపాయలతో మందమర్రి పట్టణంలో నిర్మించిన సమ్మక్క – సారలమ్మ మహిళా భవన్ ప్రారంభోత్సవం. 1 కోటి రూపాయలతో నిర్మించిన "కేసీఆర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ భవనం" ప్రారంభోత్సవం. 1.54 కోట్ల రూపాయలతో నిర్మించే 2 చెక్ డ్యామ్స్ కు శంకుస్థాపన. 5 లక్షల రూపాయలతో నిర్మించిన బతుకమ్మ మైదానం ప్రారంభోత్సవం చేశారు.

అదేవిధంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలో 25 కోట్ల ప్రత్యేక నిధులు, 15 కోట్ల డి.ఎం.ఎఫ్.టి. నిధులు మొత్తంగా 40 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులకు భూమి పూజ, 15.16 కోట్ల రూపాయలతో రామకృష్ణాపూర్ పట్టణంలో నిర్మించిన 286 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవం, 50 కోట్ల రూపాయలతో గాంధారి వనం వద్ద 250 ఎకరాల్లో నిర్మించే కె.సి.ఆర్. అర్బన్ పార్క్ పనులకు భూమి పూజ, రామకృష్ణాపూర్ ఠాగూర్ స్టేడియంలో జి . ఓ. 76 లో భాగంగా 7వ విడత సింగరేణి ఇండ్ల పట్టాల పంపిణీ చేశారు.

## సూర్యుడి వైపు ఆదిత్య అడుగులు

బెంగళూరు, అక్టోబరు 1, :ఆదిత్య ఎల్ 1 ప్రయోగంపై శనివారం ఇస్రో కీలక అప్డేట్ ఇచ్చింది. సూర్యుడిపై పరిశోధనలకు ఇస్రో 'ఆదిత్య- ఎల్ 1' ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ ఉపగ్రహం లక్ష్యం దిశగా దూసుకెళ్తున్నట్లు ఇస్రో తెలిపింది. ఈ వ్యోమనౌక ఇప్పటికే భూమి నుంచి 9.2 లక్షల కిలోమీటర్లకుపైగా దూరం ప్రయాణించినట్లు ఇస్రో పేర్కొంది. ఈ క్రమంలోనే భూ గురుత్వాకర్షణ పరిధిని విజయవంతంగా దాటినట్లు వెల్లడించింది. ప్రస్తుతం లెగ్రేంజ్ పాయింట్ 1 దిశగా పయనిస్తున్నట్లు ఇస్రో చెప్పింది. 'ఎల్ 1' పాయింట్ భూమి నుంచి సూర్యుడి దిశగా సుమారు 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. భూ గురుత్వాకర్షణ పరిధిని దాటి ఓ వ్యోమనౌకను ఇస్రో విజయవంతంగా పంపడం ఇది వరుసగా రెండోసారి. అంగారకుడిపై పరిశోధనలకు ఉద్దేశించిన 'మార్స్ ఆర్బిటర్ మిషన్' మొదటిసారి ఈ ఘనత సాధించినట్లు ఇస్రో తెలిపింది. 'చంద్రయాన్-3' విజయవంతం తర్వాత ఇస్రో 'ఆదిత్య ఎల్1'ను ప్రయోగించింది. సెప్టెంబరు 2న పీఎస్ఎల్వీ-సి57 వాహకనౌక నింగిలోకి విజయవంతంగా దూసుకెళ్లింది. ఆదిత్య-ఎల్1లో మొత్తం ఏడు పేలోడ్లు ఉన్నాయి. 'లెగ్రేంజ్ పాయింట్ 1' వద్ద భూమి, సూర్యుడి గురుత్వాకర్షణ బలాలు సమానంగా ఉంటాయి. అక్కడి నుంచి ఉపగ్రహాలు నిరంతరం సూర్యుడిని కనిపెట్టుకోవటానికి వీలుంటుంది.సూర్యుడి అవుటర్ మోస్ట్ పార్ట్ ని కొరోనా అంటారు. ఈ కొరోనా సూర్యుడివెలుగులో మనకు అస్సలు కనిపించదు. ఏవైనా స్పెషల్ ఇన్స్టుమెంట్స్ తోనే చూడాల్సి ఉంటుంది. సో ఆదిత్య ఎల్ 1 లో 170 కిలోల బరువు ఉండే ఈ ఎఇఒఅ ఇన్స్టుమెంట్ చాలా ఇంట్రెస్టింగ్ ఎక్స్ పెరిమెంట్ చేస్తుంది అదేంటంటే...సూర్యగ్రహణాన్ని ఆర్టిఫీషియల్ గా సృష్టిస్తుంది. సూర్యుడికి మొత్తం ఎదురుగా వెళ్లటం ద్వారా నీడను సృష్టించి కొరోనోగ్రాఫ్ ను తయారు చేస్తుంది. అంటే సూర్యుడు నిరంతం మండుతూ ఉంటాడు కదా. ఇలా ఎప్పుడూ కూడా సూర్యుడి నుంచి మాస్ ఎజెక్షన్స్ అవుతూ ఉంటాయి. సో అవి ఎలా వస్తున్నాయి ఏంటీ లాంటివి మ్యాపింగ్ చేయటంతో పాటు సూర్యుడి మాగ్నటిక్ ఫీల్డ్ మీద కూడా ఓ అంచనాకు వచ్చేందుకు అవకాశం లభిస్తుంది. దీన్నే సూట్ పేలోడ్ అంటున్నారు. ఇది 35 కిలోల బరువు మాత్రమే ఉండే ఓ చిన్న టెలిస్కోప్. ఇది సూర్యుడిని 200-400 నానో మీటర్ వేవ్ లెంత్ రేంజ్ నుంచి గమనిస్తుంది. 11 వేర్వేరు ఫిల్టర్లను వాడుతూ సూర్యుడి డిఫరెంట్ లేయర్స్ ను ఫోటోలు తీస్తుంది. ఇంత తక్కువ వేవ్ లెంత్ రేంజ్ లో సూర్యుడిని ఫోటోలు తీసిన టెలిస్కోప్ మరొకటి లేనే లేదు. ఆస్పెక్స్ గా పిలుస్తున్న ఈ ఇన్ స్ట్రుమెంట్ సూర్యుడి నుంచి వస్తున్న అతి తీవ్రమైన గాలులను, ఆ స్పెక్ట్రల్ క్యారెక్టరిస్టిక్స్ ను స్టడీ చేస్తుంది. ఇదిగో ఇలా లావాలా ఉబుకుతుందే దీన్నే ప్లాస్మా అంటారు. సూర్యుడి మీద అనేక గ్యాసెస్ ఉంటాయి అవన్నీ కలిసి ఇలా ప్లాస్మా రూపంలో ఉంటాయి. చూడటానికి ఇది కూడా గ్యాస్ స్టేట్ లోనే కనిపిస్తున్నా చాలా పార్టికల్స్ అయనైజ్డ్ అయిపోయి ఉంటాయి. సో ఈ ప్లాస్మా ఎలా ఫార్మ్ అవుతుంది ఏంటీ అనేది పాపా ఇన్ స్ట్రుమెంట్ కంప్లీట్ విశ్లేషిస్తుంది. సూర్యుడి నుంచి మనకు కనిపించే విజుబుల్ లైట్ కాకుండా కాంతి ఎక్స్ రే ల రూపంలో, ఇన్ ఫ్రారెడ్ కిరణాల రూపంలో, అల్ట్రా వైలెట్ రేస్ రూపంలో వస్తూ ఉంటుంది. సో సూర్యుడి ఉపరితలం కాకుండా కొరోనా అంటే అవుటర్ మోస్ట్ అట్మాస్ఫియర్ నుంచి నుంచి వచ్చే లోఎనర్జీ ఎక్స్ రే స్ ను అనలైజ్ చేసే బాధ్యత ఈ సోలెక్స్ ఇన్ స్ట్రుమెంట్ ది. సూర్యుడు ఒక్కోసారి ఉన్నట్టుండి వింతగా ప్రవర్తిస్తూ ఉంటాడు. సూర్యుడి మీద ఏర్పడే తుపాన్లు విశ్వానికి ప్రమాదం అని శాస్త్రవేత్తలో ఓ ఆందోళన. అందుకే సూర్యుడి కొరోనాలో జరుగుతున్న మార్పులు, ఆ ఎనర్జీ డిస్ట్రిబ్యూషన్ అనేది ఎలా జరుగుతుందో తెలుసుకోవటం అవసరం. అందుకే ఈ ఇన్స్టుమెంట్ . భూమికి ఉన్నట్లే సూర్యుడికి అతిపెద్ద అయస్కాంత క్షేత్రం ఉంటుంది. సౌర కుటుంబంలో ఇన్ని గ్రహాలను, వాటి చందమామలను తన చుట్టూ తిప్పుకోగలుగుతున్న ఆ అతి పెద్ద అయస్కాంత క్షేత్రం లక్ష్యంగా పరిశోధనలు చేయటం ఈ మాగ్నటో మీటర్ పని. ఒక్కసారి ఎల్ 1 ఫేజ్‌కి చేరుకున్న తరవాత ఆదిత్య ఎల్ 1 ఇంజిన్‌ల సాయంతో పాథ్ మార్చుతారు. అక్కడి నుంచి క్రమంగా ఎల్ 1 ఊజీశ్రీనీ నాతీఎతిబిలోకి ప్రవేశిస్తుంది. ఆ పాయింట్ వద్దే ఇది స్టేబుల్‌గా ఉంటుంది. సరిగ్గా ఈ పాయింట్ వద్ద భూమి గురుత్వాకర్షణ శక్తి, సూర్యుడి గురుత్వాకర్షణ శక్తి బ్యాలెన్స్ అవడం వల్ల ఆదిత్య ఒ1 అక్కడే స్థిరంగా ఉంటుంది. అయితే...సైంటిస్టులు చెబుతున్న వివరాల ప్రకారం...అది అక్కడ స్టేబుల్‌గా ఉండకుండా చాలా నెమ్మదిగా కదులుతుంది.

# కెనడాకు తెలిసిసొస్తోంది..

భారత్‌పై ఓవైపు తీవ్ర ఆరోపణలు చేసన్తానే.. మరోవైపు చెలిమి గురించి మాట్లాడుతున్నారు కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో. ఈ వార్త ఇప్పుడు చర్చలకు దారి తీసింది ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య నేపథ్యంలో భారత- కెనడా మధ్య బంధం బలహీన పడుతున్న వేళం.. పలు కీలక వ్యాఖ్యలు చేశారు ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో. భారత్‌తో ఇప్పటికీ తాము మంచి బంధం కావాలని కోరుకుంటున్నట్టు వ్యాఖ్యానించారు. ఇంకా చెప్పాలంటే.. భారత్‌తో బంధం ఈ సమయంలో చాలా ముఖ్యం అని కూడా అన్నారు. కెనడా మాంట్రియల్‌లో సమావేశంలో పాల్గొన్నారు జస్టిన్ ట్రూడో. భారత్‌తో బంధంపై ఈ మేరకు వ్యాఖ్యానించారు "భారత్.. వేగంగా వృద్ధిచెందుతున్న ఒక ఆర్థిక శక్తి. భౌగోళిక రాజకీయాల్లో ఆ దేశానిది కీలక పాత్ర. మా ఇండో-పెసిఫిక్ స్ట్రాటెజీని గతేడాదే మీకు చూపించాము. దానిపై వేము చాలా సీరియస్‌గా ఉన్నాము. అందుకే ఇండియాతో సత్సం బంధాలు కుదుర్చుకోవాలని చూస్తున్నాము. కెనడా ఒక్కటే కాదు! కెనడా మిత్రపక్షాలు కూడా భారత్‌తో మంచి బంధాన్ని ఏర్పరచుకోవాలి," అని జస్టిన్ ట్రూడో అన్నారు. జూన్‌లో హర్దీప్ సింగ్ నిజ్జార్ హతమయ్యాడు. దీని వెనుక భారత ప్రభుత్వం హస్తం ఉందని సంచలన వ్యాఖ్యలు చేసి, ప్రపంచాన్ని షాక్‌కు గురిచేశారు కెనడా ప్రధాని. ఈ వ్యవహారంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. అయితే.. ఆధారులున్నాయి, ఆధారులున్నాయి అంటున్నారు



కానీ.. వాటిని ట్రూడో చూపించడం లేదు. ఈ తరుణంలో భారత్‌తో స్నేహగీతం కోసం ఆయన ప్రయత్నిస్తుండటం చర్చలకు దారి తీసింది. భారత్‌తో మంచి సంబంధమే కావాలి. కానీ కెనడా దేశంలో కూడా కొన్ని చట్టాలు ఉంటాయి. అసలు నిజాలు తెలిసేందుకు ఇండియా.. మాతో కలిసి పనిచేయాలి. భారత విదేశాంగమంత్రి జై శంకర్- అమెరికా విదేశాంగమంత్రి ఆంటోని బ్లింకెన్ మధ్య సమావేశం జరిగింది. మేము చేసిన ఆరోపణలను ఆ సమావేశంలో ప్రస్తావిస్తామని బ్లింకెన్ మాకు హామీనిచ్చారు," అని జస్టిన్ ట్రూడో అన్నారు. మరో వైపు ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జార్ హత్య విషయంలో భారత్ ప్రమేయం ఉందంటూ కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో తీవ్ర ఆరోపణలు దేశవ్యాప్తంగా దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి పరిస్థితుల్లో జస్టిన్ ట్రూడోకు ఇప్పుడు ఓ గట్టి షాక్ తగిలింది. ప్రస్తుతం కెనడా దేశంలో ప్రధానమంత్రిగా ఆయన పాపులారిటీ క్రమంగా తగ్గుతోంది. కెనడియన్ దేశస్థులు ఎక్కువమంది ప్రతిపక్ష కన్జర్వేటివ్ పార్టీ నేత అయినటువంటి పియరీ పోయిలీవర్ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానమంత్రిగా 40 శాతం మంది కెనడా ప్రజలు ఆయన్ని కోరుకుంటున్నట్లు సమాచారం. కెనడాకు చెందినటువంటి గ్లోబల్ న్యూస్ అనే సంస్థ ఇటీవల ఓ పోల్‌ను నిర్వహించింది. అయితే ఇందులో ఈ కీలక విషయాలను వెల్లడించింది గ్లోబల్ న్యూస్ సంస్థ. సంవత్సరం క్రితం నిర్వహించిన సర్వేతో పోల్చి చూసుకున్నట్లైతే.. ప్రధానిగా పియరీ పాపులారిటీ ఐదు శాతం పెరగడం మరో విశేషం. ఇక ప్రస్తుతం కెనడా ప్రధానికి ఉన్న జస్టిన్ ట్రూడో పాపులారిటీ మాత్రం నిలకడగా 31 శాతం వద్దే స్థిరపడిపోయింది. మరో విషయం ఏంటంటే కెనడాలో 2025వ సంవత్సరంలో ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఈ ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉన్నట్లు తాజాగా నిర్వహించినటువంటి పోల్స్ చెబుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో కన్జర్వేటివ్ పార్టీ నేత అయిన పియరీకి ఏకంగా 39 శాతం ఓట్లు వస్తాయని పోల్స్‌లో వెల్లడైంది. ఇక ప్రస్తుతం లిబరల్ పార్టీకి నాయకత్వం వహిస్తున్నటువంటి ప్రధాని జస్టిన్ ట్రూడో కేవలం 30 శాతం ఓట్లతో సరిపెట్టుకుంటారని గ్లోబల్ న్యూస్ నివేదించడం చర్చనీయాంశమవుతోంది. అయితే ఇదే సమయంలో జస్టిన్ ట్రూడోకు మద్దతు తెలుపుతున్నటువంటి న్యూ డెమొక్రటిక్ పార్టీ నేత జగ్మీత్ సింగ్‌పై కూడా ప్రజాదరణ సైతం తగ్గిపోతున్నట్లు తెలుస్తోంది. గత ఏడాదితో పోల్చుకున్నట్లైతే నాలుగు శాతం తగ్గిపోయింది. అయితే ఏడాది క్రితం ఆయనకు మద్దతు ఇస్తున్నవారు కూడా 26 శాతం ఉండగా.. ఇప్పుడు ఆ సంఖ్య ఏకంగా 22శాతానికి పడిపోయింది. మరో విషయం ఏంటంటే అన్నింటి కంటే ముఖ్యంగా దాదాపు 60 శాతం మంది కెనడియన్స్ జస్టిన్ ట్రూడో పదవి నుంచి వెంటనే వైదొలగిపోవాలని కోరుకుంటున్నట్లు ఈ పోల్స్‌లో బయటపడింది. అదేవిధంగా 50 ఏళ్లలో ట్రూడో అత్యంత చెత్త ప్రధానమంత్రిగా ఈ ఏడాది జూలైలో నిర్వహించిన ఓ సర్వేలో సైతం బయటపడింది. ఇక సీటీవీ న్యూస్ ప్రకారం చూసుకుంటే.. ట్రూడో తండ్రి పియరీ ట్రూడో 1968- 1979, 1980- 1984 వరకు ప్రధానమంత్రిగా ఉన్నారు. అయితే ఆ సమయంలో ఆయన కెనడాలో అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడిగా మంచి గుర్తింపును తెచ్చుకున్నారు.

## పాత పినపాకలో దళితబంధు సంబరాలు..



తల్లాడ, అక్టోబర్ 1 (ప్రజాపాలన న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కెసిఆర్ దళిత బంధు ప్రకటించిన సందర్భంగా రాష్ట్ర మంత్రి కేటీఆర్, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య చిత్రపటాలకు పాలాభిషేఖం చేశారు. అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. తల్లాడ మండలం పాత పినపాక గ్రామంలో. దళిత వాడల్లో సంబరాలు, వాడ వాడ ల తిరిగి జై సండ్ర అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ తెల్లపుట్ట స్వరాజ్యం, సొసైటీ డైరెక్టర్ కాంపాటి జమలయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లూరి నర్సింహా, ఆదాం, బోనసి కృష్ణ మ్మ , యూత్ సభ్యులు శశికుమార్, ఎక్కిరాల నాగేశ్వరావు, తాజ్, రవి, నాగరాజు, సీతారాములు, గాంధీ, బబ్లు, మోదుగు కృష్ణ,తిరుపతి రావు పాల్గొన్నారు.

## భారతీయులందరూ స్వచ్ఛభారత్‌లో భాగం కావాలి..

**వైరా అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరావు..**



వైరా, అక్టోబర్ 1 (ప్రజా పాలన న్యూస్): భారత మాత ముద్దుబిడ్డ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ పిలుపుమేరకు వైరా పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డులో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి భూక్యా శ్యామ్ సుందర్ నాయక్ పార్లమెంటరీ ఫుల్ టైమర్ శ్రీ విష్ణు కాంతు, అసెంబ్లీ కన్వీనర్ నెల్లూరి కోటేశ్వరరావు, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, వైరా పట్టణ అధ్యక్షులు ఏలే భద్రయ్య, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడు దుద్దుకూరు కార్తీక్, మండల ప్రధాన కార్యదర్శులు పాపగంటి నరేష్, మనుబోలు వెంకటకృష్ణ, వైరా మండలప్రధాన కార్యదర్శి గుత్తా నాగేంద్రబాబు, వైరా పట్టణ యువమోర్చా అధ్యక్షులు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## లింగాల కరుణమ్మ మృతి పట్ల మంత్రి పువ్వాడ సంతాపం



మధిర అక్టోబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి ఖమ్మం జిల్లా వైరా మండలం కోస్తాల గ్రామంలోని జడ్పీ చైర్మన్ తల్లి లింగాల కరుణమ్మ మృతి పట్ల మంత్రి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం తెలిపారు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు తల్లి కరుణమ్మ74 మృతి పట్ల రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. వైరా నియోజకవర్గం కొస్టాల గ్రామంలోని వారి నివాసంలో ఉంచిన ఆమె పార్థివదేహాన్ని సందర్శించి భౌతికాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. కుమారులు లింగాల కమల్ రాజ్, లింగాల రవి కుమార్ కుటుంబాలను ఓదార్చారు. వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో సుడా చైర్మన్ విజయ్ కుమార్, పగడాల నాగరాజు,ఆర్జేసి కృష్ణ తదితరులు ఉన్నారు.

## గణేష్ లడ్డూను రూ 1 లక్ష 33 వేలకు దక్కించుకున్న కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 3వ డివిజన్ శ్రీసాయి ఎన్క్లేవ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన గణపతి నిమర్జన కార్యక్రమంలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం తొమ్మిది రోజులు స్వామి వారి పూజలు అందుకున్న పవిత్రమైన లడ్డును వేలం పాటలో రూ 1 లక్ష 33 వేలకు 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి దక్కించుకున్నారు. ఈ పవిత్రమైన లడ్డును కార్పొరేటర్ కు ఉత్సవ కమిటీ సభ్యులు,కాలనీ వాసులు అందరూ కలిసి అందజేశారు. ఈ పూజా కార్యక్రమంలో శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీ కుటుంబ సభ్యులు, కాలనీ వాసులు,పెద్దలు,మహిళలు,ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

**డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్**




ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 1 (ప్రజాపాలన,ప్రతినిధి) : నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వచ్చే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మండిపడ్డారు. ఆదివారం జిల్లాలోని కాగజ్ నగర్ పట్టణంలో జరిగిన సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతను మోసం చేస్తున్నాయని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిరుద్యోగం తీవ్ర స్థాయిలో పెరిగిందని, సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారన్నారు. రాష్ట్రంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతుందని, గ్రూప్ 1,2,3,4, నోటిఫికేషన్లు ఇచ్చి హడావిడి చేసిందని, కానీ వాటిని నిర్వహించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. గ్రూప్ 1 పరీక్షను టీ.ఎస్.పి.ఎస్.సి, అసమర్థతతో రెండుసార్లు నిర్వహించి పూర్తిగా ఫెయిల్యూర్ అయిందన్నారు. భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ మాజీ నాయకుడు కోట శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు లేని ఆసిఫాబాద్ జిల్లాలో, ఉన్న అవకాశాలను కూడా జిల్లా యువతకు దక్కకుండా చేస్తున్నారన్నారు. యువత కు గ్రంథాలయాలు, స్టడీ సర్కిల్ లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బోర్కుటే శ్యామ్ రావు, గోడిశెల కార్తీక్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సభ్యులు సాయి కృష్ణ, జిల్లా అధ్యక్షుడు జాఫర్, నాయకులు టీకానంద్, రాజ్ కుమార్, శ్రావణి, నిఖిల్, సాయి, వివిధ మండలాల డివైఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## విశ్వకర్మల అభివృద్ధికి కృషి: మంత్రి మల్లారెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) : శ్రీవిరాట్ విశ్వకర్మ భగవాన్ యజ్ఞ మహోత్సవ కార్యక్రమం మేడిపల్లిలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయం కమిటీ కూరెళ్ళ లక్ష్మీనారాయణ చారి, సిరిపురం సర్వేశ్వర చారి, కాందోజు వెంకటాచారి, కన్వీనర్లు ఆధ్వర్యంలో నిర్వయించిన విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో రాష్ట్ర కార్మిక ఉపాధి నైపుణ్యశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి పాల్గొని విశ్వకర్మ భగవాన్ కి పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ మేరకు మంత్రి మాట్లాడుతూ విశ్వ సృష్టికర్త విశ్వకర్మఅని విశ్వకర్మల అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా మేడిపల్లి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం పక్కన స్థలంలో నూతన రూమ్ కు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తల్లోజు ఆచారి మాజీ బీసీ కమిషన్ చైర్మన్, జంట కార్పొరేషన్ మేయర్లు,జక్క వెంకట్ రెడ్డి, సామల బుచ్చి రెడ్డి,కార్పొరేటర్లు, బోడుప్పల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మంద సంజీవరెడ్డి, పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అన్నప్రసాదాలను అందజేశారు.

## రెండు ద్విచక్ర వాహనాలు డికొని వ్యక్తికి తీవ్ర గాయాలు

బోనకల్ ,అక్టోబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం బోనకల్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్య పేట మండలం బుధవాడ గ్రామానికి చెందిన పొట్టపొంగు ప్రభాకరరావు (65)తన చెల్లెలు ఎన్ వరలక్ష్మి(50)తో కలసి మిత్రుని వద్ద కు బోనకల్ వస్తుఉండగా వెనుక నుండి మరొక ద్విచక్ర వాహన అకస్మాత్తుగా డికోని ప్రభాకరరావు కు తీవ్ర గాయాలు అయ్యాయి. తనతోపాటు తన సోదరి వరలక్ష్మికి స్వల్ప గాయాలయ్యాయి. తన సోదరి వరలక్ష్మి ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి విఆర్ఓ గా పని చేస్తున్నారు. బాధితుడు రిటైర్డ్ పోలీస్ అని తెలిపారు. స్థానికులు వెంటనే 108 కి సమాచారం అందించగా 108 సంఘటన స్థలానికి చేరుకొని సిబ్బంది కోట భాను సహాన్, కలసాని వెంకట్రావు ప్రధమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## ఆరు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల పోస్టర్లను ఆవిష్కరించిన డాక్టర్ మట్టా దయానంద్..



సత్తుపల్లి, అక్టోబర్ 1 (ప్రజాపాలన న్యూస్): సత్తుపల్లి నియోజకవర్గం సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ మట్టా దయానంద్ ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారెంటీ కార్డు ల పథకాల పోస్టర్స్ ను ఆవిష్కరించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఈ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి వాటిని నెరవేర్చడంలో ఘోరంగా విఫలం చెందిందన్నారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**ఐజేయు జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్**



ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 01 (ప్రజాపాలన,ప్రతినిది) : దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేసి, మీడియా కమిషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ఇచ్చిన పిలుపుమేరకు గాంధీ జయంతిని పురస్కరించుకొని జర్నలిస్టులు జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట సంఘం (టీయూడబ్ల్యూజే – (ఐజేయు)జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ కోరారు . ఆదివారం ఆయన మాట్లాడుతూ గతంలో జర్నలిస్టులకు రైల్వే పాసు రాయితీ ఉండేదని అక్రెడిటెడ్ జర్నలిస్టులకు యధావిధిగా రైల్వే పాస్ లను పునరుద్ధరించాలనీ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టరేట్ ఎదుట ఉదయం 11 గంటలకు, అదేవిధంగా జిల్లాలోని అన్ని మండల కేంద్రాలలో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు.

## భట్టి సహకారంతో మంజూరైన సీసీ రోడ్డుకు శంకుస్థాపన



బోనకల్, అక్టోబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: మండల పరిధిలోని ఆళ్ళపాడు గ్రామంలో స్థానిక శాసనసభ్యులు తెలంగాణ సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క సహకారంతో మంజూరైన 5 లక్షల రూపాయల సిసి రోడ్లను ఆదివారం శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలపాడు గోవిందాపురం ఎంపీటీసీ పారా శ్రీదేవి,ఆళ్ళపాడు గ్రామ శాఖ అధ్యక్షుడు బుంగ రాములు, పారా వెంకట మోహన్ రావు ,కందుల పాపారావు , వార్డు మెంబర్లు మరీదు నాగభూషణం ,షేక్ జా నీ బి, దొంతిబోయిన పుల్లయ్య ,సొసైటీ డైరెక్టర్ మర్రి వెంకట్రావు ,మరీదు పెద్ద పుల్లయ్య ,పారాకోటయ్య ,పారా సంగయ్య, మందడపు రవి, వేముల నరసింహారావు, కాలసాని ఐతం, మరీదు రోశయ్య ,వేల్పుల ప్రభాకర్, నర్సింగుల ,నరేష్ ,షేక్ జాన్ బాషా, జంపాల వెంకట నర్సు, బలగాని సాంబశివరావు పాల్గొన్నారు.

## స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్, వైద్య అధికారులతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణంలో చీపురుతో ఊడ్చి శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గాంధీజీ చెప్పినట్లు అందరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిప్యూటీ డి ఎంహెచ్ ఓ నారాయణ రావు, ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్, డాక్టర్ సౌందర్య లతా, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు, మున్సిపల్ సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు జనుంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గరిక సుధాకర్, పరమేష్ , బొదాసు రవి , చందు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆలయానికి రూ 1 లక్ష ఆర్థిక సహాయం చేసిన బండారి లక్ష్మారెడ్డి



మేడిపల్లి, అక్టోబర్ 1 (ప్రజాపాలన ప్రతినిధి) :రామంతాపూర్ డివిజన్ శ్రీరామకాలనీ శ్రీమహంకాళి అమ్మవారి ఆలయ పునర్నిర్మాణానికి రూ 1 లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని ఉప్పల్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మా రెడ్డి చేశారు. ఈ మేరకు బీఎల్అర్ ట్రస్ట్ ద్వార ఉప్పల్ నియొజకవర్గం బీఆర్ఎస్ నాయకులు గంథం నాగేశ్వరావు, శ్రీకాంత్ గౌడ్ చెతులమీదగా ఆలయ కమిట్టి సభ్యయులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ కాలనీ శ్రీమహంకాళి మాత అమ్మవారి ఆలయ కమిట్టి సభ్యయులు కేశవ్ రెడ్డి కాలనీ అధ్యక్షులు విష్ణు, ప్రధాన కార్యదర్శి, కోశాధికారి చంద్రయ్య.ఉపాధ్యక్షులు జి. దామోదర్, కార్యదర్శి యం.శ్రీనివాస్ రెడ్డి,సభ్యులు డి.నర్సింహారెడ్డి,రాంచంద్ర చారి,మందపాటి శ్రీనివాన్ రెడ్డి,విజయలక్ష్మి,అప్పలరాజు,మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

INDIA
జై భీమ్
పూలే, అంబేడ్కర్ చెప్పినట్లుగా అత్యధిక జనాభా ఉన్న మనం రాష్ట్రాన్ని పరిపాలించాలి.
గడచిన 74 సంవత్సరాలు పాలకులు మనల్ని రిప్రజెంటేషన్ల ద్వారా అడుక్కునేటట్లు చేశారు.
ఈ సంప్రదాయానికి చరమగీతం పాడి, మన రాష్ట్రాన్ని మనమే పాలించే విధంగా తయారవ్వాలి.
మన ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం మాత్రమే కావాలి
పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

సంపాదకీయం

సోమవారం 02,అక్టోబరు 2023

# ఆసరాగా తొలుసూరు కొడుకు

ఒకప్పుడు వ్యక్తిగత సమస్యగా ఉన్న వృద్ధుల సంక్షేమం ఇప్పుడు సమాజ, ప్రభుత్వ బాధ్యతగా మారింది. వారికి ఆర్థిక భరోసా అవసరమైంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం బాధ్యతగా వారికి ఆసరా పింఛన్లు అందిస్తున్నది. వారి ఆరోగ్యం కోసం బస్తీ, పల్లె దవాఖానల్లో తగిన వైద్య సౌకర్యాలను కల్పిస్తున్నది. ఈ కారణంగానే తొలుసూరు బిడ్డ కేసీఆర్ అండగా ఉన్నాడు కదా అన్న భరోసా చాలామంది వృద్ధుల్లో కనిపిస్తున్నది.వృద్ధాప్యాన్ని రెండో బాల్యం అంటా రు. పెద్దవారిని కూడా చిన్నపిల్లల మాదిరిగానే చూసుకోవాల్సి ఉంటుంది. ఆహారం, ఆరోగ్యంతో పాటు అన్నింట్లోనూ జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుంది. ఉమ్మడి కుటుంబాలు కనుమరుగవుతుండటం, ఉపాధి కోసం సంతానం దూర ప్రాంతాలకు వెళ్తుండటంతో అవసాన దశలో వారికి కష్టాలు ఎదురవుతున్నాయి. వారి సమస్యలను వివరిస్తూ ఎంతో సాహిత్యం వస్తున్నది. ఇవన్నీ సమాజంలోని వాస్తవాలకు అద్దం పడుతున్నాయి. విరివిగా వృద్ధాశ్రమాలను ఏర్పాటుచేయాలన్న డిమాండ్లు వస్తున్నాయి. స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్‌రంగంలో ఏర్పాటయ్యే వృద్ధాశ్రమాల సంగతి సరే సరి. ఈ నేపథ్యంలోనే వృద్ధుల సమస్యలు ప్రత్యేకమైనవని, వాటిని పట్టించుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదన్న భావనలు నెలకొన్నాయి.తెలంగాణకు వస్తే ఈ విషయంలో కేసీఆర్ ప్రభుత్వం ముందుచూపుతో వ్యవహరిస్తున్న ది. సామాజిక బాధ్యతను నెరవేరుస్తున్నది. ఈ కారణంగానే తొలుసూరు బిడ్డ కేసీఆర్ అండగా ఉన్నాడు కదా అన్న భరోసా చాలామంది వృద్ధుల్లో ఉన్నది. ఇంటికి పెద్దగా ఉం టూ ఆదుకుంటున్నాడు కదా అని ఎంతో మంది భావిస్తున్నారు. దీనంతటికీ మూలం ఆసరా పింఛన్లు, వృద్ధుల ఆరోగ్యంపై సర్కా రు చూపుతున్న శ్రద్ధే. వయసు మళ్లిన తర్వా త వ్యక్తిగత అవసరాలు, కోరికలు తగ్గిపోతా యి. పిడికెడన్నం తింటే కడుపు నిండినట్టవుతుంది. ఏదో అంత నోట్లో వేసుకోవడం తప్పి స్తే పుష్టిగా మూడుపూటలా తిని అరాయించుకునే పరిస్థితి ఎక్కడిది? అయితే ఇంత అన్నం కూడా దొరకని అభాగ్యులు ఎందరో. ఇందుకు కారణాలు ఎన్నెన్నో. కొందరి పిల్లల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే. ఏమీ వెనకేసుకోలేక కొందరు వృద్ధులు ఒకరిపైన ఆధారపడాల్సి వస్తున్నది. ఈ క్రమంలో మాటలు పడ్డవారు, అవమానాలకు గురైనవారు ఎం దరో. చిన్న చిన్న అవసరాలకు కూడా చేయి చాపాల్సిన పరిస్థితి. ఈ పరిస్థితి నుంచి వారిని బయట పడేయడానికి కేసీఆర్ సర్కారు ఆసరా పథకం అమలుచేస్తున్నది.ప్రతి నెలా వృద్ధులకు రూ. 2,016 పింఛన్ ఠంచన్‌గా అందిస్తున్నది. ఇది వారికి ఎంతో భరోసా ఇస్తున్నది. చేతిలో డబ్బులుంటే ఆ ధీమానే వేరు. ఏమైనా కొనుక్కోమ ని మనుమడో, మనుమరాలికో ఐదో, పదో ఇవ్వొచ్చు. తినాలనిపించినప్పుడు పండో, కాయో కొనుక్కోవచ్చు.సొమ్ము లేక చిన్న కోరికలను కూడా చంపుకోవాల్సిన అవసరం లేదు. ముసలితనంలో కూడా ఆనందంగా గడపొచ్చు. ఇలాంటి చికాకులు తప్పినందునే కేసీఆర్ అంటే వృద్ధులకు అంత ప్రేమ. రాష్ట్రంలో సుమారుగా 15.82 లక్షల మంది వృద్ధులకు పింఛన్ అందుతున్న ది. దరఖాస్తు విధానం కూడా సులభతరమైం ది. ఎలాంటి రుసుములు చెల్లించకుండా మీ-సేవా కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మొత్తం పింఛనులో కేంద్రం వాటా కేవలం రూ. 200 మాత్రమే. మిగిలిన రూ. 1,816 కేసీఆర్ సర్కారు ఇస్తున్నది. ఎవరికి భారం కాకుండా జీవితం గడపాలన్నదే వృద్ధుల ప్రధాన కోరికగా ఉంటుంది. అయితే నిర్ణీత వ్యవధిలో బీపీ, షుగర్, ఇతర ఆరోగ్య పరీక్షలు చేయించుకోక తప్పదు. ఇవి చిన్నవిలా అనిపించినా కనిపించని ఖర్చులే. కొన్నిసార్లు అవి తలకుమించిన భారంలా మారుతాయి. కానీ పల్లె, బస్తీ దవాఖానల ఏర్పాటుతో ఆ సమస్య తీరినట్టే. అక్కడికివెళ్తే ఉచితంగానే ఈ పరీక్షలు చేస్తున్నారు. ప్రయాణ చార్జీలు తప్ప, ఇతరత్రా ఖర్చులు లేకపోవడం వృద్ధులకు పెద్ద ఊరట కలిగిస్తున్నది. దాదాపు 500 బస్తీ దవాఖానలు, సుమారు మూడు వేల పల్లె దవాఖానలతో పరిస్థితి మొత్తం మారిపోయిం ది. వృద్ధాప్యంలో కంటి పరీక్షలు చేయించుకోవడం తప్పనిసరి. ఇందుకోసం కంటి వెలుగు పథకాన్ని అమలుచేయడంతో ఈ సౌకర్యం కూడా ఉచితంగానే అందుతున్నది. జిల్లాకొక ప్రభుత్వ వైద్యకళాశాల ఏర్పాటు చేయనుండటం వృద్ధులకు మరో మేలు కలిగించను న్నది. వీటికి అనుబంధంగా ఉన్న దవాఖానలో వృద్ధుల కోసం జిరియాట్రీషియన్లు ఉంటారు. ఇలా వృద్ధుల కోసం వైద్య నిపుణులను నియమించడం దేశంలోనే తొలిసారి అయ్యిండొచ్చు ఇది కూడా తెలంగాణ మాడల్‌లో భాగమయ్యే అవకాశం ఉన్నది.వృద్ధాప్యంలో ఆసరాతో పాటు కొంత వ్యాపకం కూడా ఉండాలి. పల్లెటూళ్లలో అయి తే పెరటి తోటల పెంపకమో, ఒకటి, రెండు గొర్రె పిల్లలను మేపడమో, కోళ్లను పెంచడమో ఏదో ఒక రీతిలో కాలక్షేపం జరగాలి. ఇందుకు ప్రభుత్వం సాయమే అవసరం లేకుండా సొం తంగానూ సమకూర్చుకోవచ్చు. వృద్ధులను ఆదుకొనే బాధ్యత ఒక్క ప్రభుత్వానిదే కాదు, ఆయా కుటుంబాలు, మొత్తం సమాజానిది కూడా. మలి వయసులో వారికి కావాల్సింది నాలుగు మాటలు, కొన్ని ముచ్చట్లు. ఊరిలోని గుడో, రచ్చబండో ఇందుకు వేదికైతే శేష జీవితం ప్రశాంతంగా సాగిపోతుంది. వారు ఎవరి కీ భారం కారు. ఆ వయస్సులోనూ తమ వం తుగా ఏదో ఒక రీతిలో సమాజ ప్రగతికి దోహదపడగలరన్న నమ్మకం కలుగుతుంది. దాంతో సమాజానికి పునాది లాంటి కుటుం బవ్యవస్థ బలపడుతుంది.

# బీసీలంతా ఏకమైతే రాజ్యాధికారం సాధ్యమే!

తెలంగాణరాష్ట్రంలో గత ఆరునెలల నుండియే ఎన్నికల వాతావరణం మొదలయింది. ఎప్పటికప్పుడు వివిధపార్టీలలో అంచనాలు తారుమారవుతూ వస్తున్నాయి.ఎప్పుడైతే అధికార బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీస్థానాల జాబితా వెలువరించిందో ఒక్కసారిగా బీసీలలోని సామాజికవర్గాలు రోడ్లెక్కి సామాజిక న్యాయం కోసం సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకాలు,ర్యాలీలు,యాత్రలు మొదలు పెట్టారో ఒక్కసారిగా రాష్ట్రంలోని అగ్రవర్ణపార్టీల గుండెల్లో రైళ్లు పరిగెడుతూ ఈ సమస్యనుండి బయటపడుతూ,బీసీల ఓటుబ్యాంకును ఆకర్షించడానికి పునరాలోచనలో పడ్డారని చెప్పడంలో ఎలాంటి ఆశ్చర్యం అక్కరలేదు.కానీ ఎప్పటికీ అగ్రవర్ణాల ఆధిపత్యంలోనున్న పార్టీలను నమ్మడానికి వీలులేదు. ఎందుకంటే ఎన్నికలముందు ఆచరించని వాగ్దానాలుచేసి,ఆ తర్వాత మాటమార్చే ప్రయత్నాలుచేసే అవకాశాలున్నాయి. ఎందుకంటే గతంలో ఇలాంటి సందర్భాలు జరగడం అందరికీ తెలిసిందే.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మొదలుకొని నేటి 10 సంవత్సారాల తెలంగాణా రాష్ట్రం వరకు జరిగిన ఎన్నికలలో సగానికిపైగా జనాభా కలిగినటువంటి బీసీలు ఒక్కరుకూడా ముఖ్యమంత్రిపీఠం అధిరోహించకపోవడానికి గల కారణాలను విశ్లేషించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.రాష్ట్రంలోని ప్రధానపార్టీలన్నీ ఒకరిమీద మరొకరు తీవ్ర విమర్శనలు చేసుకుంటూ,అందులోకి వివిధ బీసీ సామాజికవర్గాలను లాగుతూ ప్రజలదృష్టిని లాగేసుకొని,వారిమధ్య విభేదాలను సృష్టించి అంతర్గతంగా అగ్రవర్ణనాయకులు అవసరానికనుగుణంగా ఒకరినొకరు సహాయసహకారాలు అందించుకుంటూ, బీసీలను సామాజిక, ఆర్థిక, విద్య,రాజకీయంగా బలపడనీయకుండా జాగ్రత్తపడుతూ రాజ్యాధికారాన్ని చేజారకుండా చేసుకుంటున్నారనడంలో ఎలాంటి అవాస్తవంలేదు. బీసీకులాలు రాజ్యాధికారంలో తమకు రావాల్సినవాటా పొందలేక పోవడానికి కారణం విద్యా,ఉద్యోగ,ఆర్థిక,సామాజిక రంగాలలో వెనుకబాటుతనానికి గురికావడం. అందుకే భారతరాజ్యాంగం లోనే ఆర్టికల్ 15(4) మరియు 16(4)లలో వెనుకబడిన కులాలకు ప్రత్యేకరిజర్వేషన్ కల్పించి సామాజిక న్యాయం చేయాలని,అలాగే 243D-(6)మరియు 243T-(6) ప్రకారం స్థానికసంస్థలలో వారికి రిజర్వేషన్లు కల్పించాలని డా.బి ఆర్ అంబేద్కర్ గారు ఆనాడే రాజ్యాంగంలో పొందుపరచడం జరిగింది.కానీ ఇతర కులాలమాట అటుంచితే రాత్రికిరాత్రి 10శాతం జనాభా కలిగిన అగ్రకులాలవారికి ఈ డబ్ల్యు ఎస్ పేరుతో 10శాతం రిజర్వేషన్లను కల్పించారు. ఇదెలా సాధ్యమైందంటే రాజ్యం వారిచేతుల్లో ఉంది కాబట్టి.కానీ 52శాతం జనాభా కలిగిన బీసీకులాలకు 24శాతం రిజర్వేషన్ అమలవుతుంది.ఇదెక్కడి న్యాయమో ఎవరైనా ఆలోచించారా ? అంటే "వడ్డించేవాడు మనవాడయితే బంతిలో ఎక్కడకూర్చున్న వడ్డన మంచిగుంటుందంట" అనే సామెత నూటికినూరుపాళ్ళు నిజం అనిపిస్తుంది. రాజ్యమేలుతున్నది వారే కాబట్టి అడగకపోయినా ఫలాలు వారందరికీ అందుతాయి కదా! రాష్ట్రంలోని అన్ని రాజకీయపార్టీల అధినాయకత్వం అగ్రకులస్తులచేతిలో ఉండటం, ప్రజాస్వామికవిధానంలో ఎన్నికలను అత్యంత ఖరీదవంతంచేసి బీసీలు ఎన్నికలలో పోటీచేయకుండా,దూరంచేసే కుట్రను విజయవంతంగా అమలు పరుస్తున్నారు. ఇక్కడ మార్పురావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. కేంద్రంలో పాలకపక్షాలకు బీసీలపట్ల ప్రేముంటే స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ప్రతి పదిసంవత్సరాలకు ఒకసారి జనాభాలెక్కలను చూపే పాలకపక్షాలకు కులాలవారీగా విడుదల చేయకపోవడానికి గల కారణాలు ఏంటి? ప్రతిపక్షాలు మేము అధికారంలోకి వస్తే కులజనగణన చేపడతామని చెప్పడం,అధికారంలోకి వచ్చాక పట్టించుకోకపోవడం మరల ప్రతిపక్షంలో ఉన్నవారు అదేమాట చెప్పడం వెనకాలగల మతలబు ఏంటి? అంతెందుకు ప్రత్యేక తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డాక ప్రభుత్వం "సమగ్ర కుటుంబసర్వే" పేరిట ఒక్కరోజులోనే ప్రజలనుండి అన్నిరకాల వివరాలను సేకరించి నమోదుపరిచి దేశంలోనే రికార్డుసాధించిన ప్రభుత్వం కులాలవారిగా వాటి వివరాలను ప్రజలకు అందుబాటులోకి తేకపోవడానికి గలకారణం ఏమై ఉంటుందో అందరికీ అర్థమవుతూనే ఉన్నది.జనాభాప్రాతిపదికన చట్టసభలలో వారికి దక్కాల్సిన హక్కులను అడుగుతారనే భయంతోనే డేటాను బయటికిరాకుండా జాగ్రత్తపడటంలో అగ్రవర్ణాలకుట్ర దాగి ఉన్నదనడంలో ఎలాంటి అనుమానం అక్కర్లేదు.ఈమధ్యనే కేంద్ధ ప్రభుత్వం పార్లమెంటులో మహిళలకు చట్టసభలలో 33శాతం రిజ్వేషన్లను కల్పిస్తూ చట్టాన్నిచేయడం గమనార్హం.కానీ దీనిని ఎప్పటినుండి అమలుపరుస్తున్నారు ? అందులో బీసీ మహిళలకు వర్తింపజేస్తున్నారా ? అనే విషయాలలో స్పష్టతనివ్వకపోవడం వెనుకాల దాగిఉన్న మర్మం ఏమిటో అర్థంగాని పరిస్థితి.ఇవియేగాకుండా ఇటు రాష్ట్రంలో,అటు కేంద్రంలో ఉన్నతఉద్యోగాలలో,నామినేటెడ్ పదవులలో,వివిధ కార్పొరేషన్ చైర్మన్ పదవులను ఎక్కువగా ఆధిపత్యకులాలే అధిరోహించడం దేనికినాందియెా అర్థంచేసుకోవాల్సిన అవసరమున్నది. సమాజపరిణామ క్రమంలో భాగంగా శాస్త్ర, సాంకేతిక రంగాలలో వస్తున్న విప్లవాత్మమైన మార్పుల కారణంగా సమాజంలో సమాచార రంగంలో సామాజికమాధ్యమాలు కీలకపాత్ర పోషిస్తూ,క్షేత్రస్థాయిలోనున్న ప్రతిఒక్కరిని జరగుతున్న పరిణామాలను ఆలోచింపజేస్తూ చైతన్యపరుస్తున్నాయి. అందుకేకాబోలు రాష్ట్రంలోని ప్రజలు ఎక్కడికక్కడ చైతన్యబడుతూ నేడు నాయకత్వలక్షణాలను అలవర్చుకుంటూ, ప్రశ్నించేతత్వాన్ని కొనసాగిస్తున్నారు.ఇక్కడ ఒక ప్రధానమైన విషయమేమిటంటే బీసీ సామాజికవర్గాలలోని వివిధకులాలకు సామాజికన్యాయం చేయకుండా, కొన్నికులాలను తీవ్ర అణచివేతకు గురిచేయడంలో అగ్రవర్ణనాయకులే కీలకభూమి పోషిస్తూ,కావాలనే వారి అనైఖ్యతకు కారకులయ్యి వారి ఆధిపత్యాన్ని సులభతరం చేసుకుంటూ కొనసాగుతున్నారు.కావున ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని బీసీలలో సామాజికన్యాయం వహిస్తూ, ఒక్కటిగావల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.రాష్ట్రంలో పదులసంఖ్యలో బిసి విద్యార్థి,ఉద్యోగుల మరియు పలురకాలైన సంఘాలున్నాయి. దీనికితోడు బీసీలలోని వివిధ సామాజికవర్గాలలో సైతం సంఘాలున్నాయి.అలాగే మేధావులు,ఉన్నత విద్యావంతులు,సామాజిక విశ్లేషకులు,రచయితలు,కవులు కళాకారులందరో ఉన్నారు.ఇప్పటికే ఎవరికివారు వారివారి పరిధిలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటాలను కొనసాగిస్తున్నారు.కావున వారందరినీ ఒక్కగొడుగు క్రిందికితెచ్చి ప్రయత్నిస్తే బీసీలకు రాజ్యాధికారం తథ్యం.కానీ నేటి ఈ సమాజంలో కరుడుగట్టిన అగ్రవర్ణనాయకులు "విభజించు-పాలించు" అనే ధోరణిలో ముందువరుసలోని నాయకులకు తాయిల్లాలను ఎరచూపి జతకట్టనీయకుండా చేసే ప్రమాదం లేకపోలేదు.కావున నిష్పక్షపాతంగా బీసీల రాజ్యాధికారానికై సామాజికన్యాయంతో కలిసికట్టుగా ప్రయత్నిస్తే ఆశించిన లక్ష్యాన్ని చేరుకోవడానికి అవకాశమున్నది.

రాష్ట్రంలో దాదాపు 52 శాతానికిపైగా బీసీ జనాభా ఉన్నారు.అందులోభాగంగా అన్నిరంగాలలో వారికి చెందాల్సిన సామాజికన్యాయం దక్కలేదన్నది ముమ్మాటికి జగమెరిగిన నగ్నసత్యం. ఇప్పటికే పలు రాజకీయపార్టీలలో ఎంతోకొంతమంది బీసీవర్గాలకు చెందిన నాయకులు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ, అధినాయకత్వం సలహా,సూచనలు మేరకు నడుచుకోవాల్సిందే,లేదంటే ఆయా వారి సామాజికవర్గాల ఓటుబ్యాంకును కొల్లగొట్టడానికి ఏవో చిన్నచితక పథకాలను బూతద్దంలో చూపెట్టి మరొకసారి అగ్రవర్ణాలకు అధికారాన్ని కట్టబెట్టడానికి మాత్రమే పనికొస్తున్నారు తప్పా ! మరొకటిలేదు.ప్రస్తుత అధికార బిఆర్ఎస్ పార్టీ 9సంవత్సరాల పాలనలోగల పనితీరు యావత్తు తెలంగాణలో మెజారిటీ ప్రజలను ఒకింత అసహనానికి గురిచేసిందని చెప్పవచ్చు.అత్యంత ప్రాధాన్యతనివ్వాల్సిన విద్యావ్యవస్థను భ్రష్టుపట్టించింది. ఎందుకంటే పాఠశాల,కాలేజీ, యూనివర్సిటీలలో మౌలికవసతులు కల్పించకపోవడం,కావలసిన బోధనసిబ్బంది లేకుండానే తరగతుల నిర్వహణ,అడ్మిషన్ ఫీజులు పెంచడం,హాస్టల్స్ నిర్వహణ సరిగ్గాలేకపోవడం వలన గతకొంతకాలంగా విద్యార్థులనుసరిస్తున్న ఉద్యమ పోరాటాలుచేయడం అందరికీ సుపరిచితమే.అలాగే నియామకాలు అనే ట్యాగ్ లైన్ తెలంగాణ ఉద్యమంలో అత్యంత కీలకపాత్ర వహించినమాట అందరికీ తెలిసిందే.ముఖ్యంగా నిరుద్యోగుల అవస్థలు "వ్రాస్తే రామాయణమంతా-చెబుతే మహాభారతమంతా" ఉంటుందనడంలో ఎలాంటి సందేహం అక్కరలేదు.కొలువులు వేయరు,అరకొరవేసిన నింపరు, నిర్వహించిన సక్రమంగా వ్యవహరించలేదని కోర్టుమెట్లు ఎక్కి రద్దుకావలసిందే అనే భావన కొనసాగుతుంది.అలాగే ప్రభుత్వ పథకాలుసైతం ఎన్నికలకోసమే అనేలా ప్రజలు నమ్ముతున్నారు. సీట్లకేటాయింపులో సామాజికన్యాయం పాటించకపోవడం లాంటివి కనిపిస్తున్నాయి. భారతీయ జనతాపార్టీలో బీసీ సామాజికవర్గానికి చెందిన బండి సంజయ్ సారత్యంలో కనబరిచిన పనితీరు ప్రస్తుతం నాయకత్వమార్పు అనంతరం ఆ జోష్ కనిపించడంలేదు.అలాగే ఎంతో అనుభవంకలిగిన బీసీ ముద్దుబిడ్డ, అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుడు ఈటల రాజేందర్ ను బిజెపిపార్టీ సరైనపద్ధతిలో వాడుకోకపోవడం ఆ పార్టీకి పెనుముప్పుగా కనిపిస్తుంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ చాలా ఉత్సాహంతో వివిధ సమావేశాలు,సభలు నిర్వర్తించుకుంటూ అధికారంలోకివస్తే ఆరు పథకాలను ప్రవేశపెడతామంటూ ప్రచారంచేస్తూ ముందుకెళుతున్నారు.విభిన్నపార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వలసలు వెళ్లడంతో రోజురోజుకు తమ గ్రాఫ్ ను పెంచుకుంటున్నారు.కానీ సామాజిక న్యాయం వహించకుండా సీట్లకేటాయింపు ఎలాచేస్తారనేది అందరికీ ఆసక్తికరంగా మారింది.అలాగే అంతర్గత కుమ్ములాటలు ఆ పార్టీకి ఒకమచ్చగా మారాయి. తెలంగాణలోని రాజకీయ పార్టీలందరికీ బీసీల ఓట్లు కీలకంగా మారానున్నాయి. కావున వారిని ఆకర్షించడానికి విభిన్న ప్రయత్నాలుచేసే అవకాశం ఉన్నది.అలాగే బీసీలలోని కులాలకు సామాజికన్యాయం చేస్తూ సీట్ల కేటాయింపుల్లో ఎలాంటి ప్రాధాన్యతనిస్తారో వేచిచూడక తప్పదు.ఏది ఏమైనప్పటికీ బీసీలలో ముఖ్యంగా ముదిరాజులు, యాదవులు, పద్మశాలీలు, గౌడలు,మున్నూరుకాపులు మరియు ఇతరకులాలు ఒక్కటై జనాభాప్రాతిపదికన బీసీవర్గాలకు న్యాయంచేస్తూ ధైర్యంతో ముందడుగువేస్తే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చు.అలాగే బీసీ సమాజమంతా చైతన్యంతో రాజకీయపార్టీలపై కోపంతో రగులుతున్న నేపథ్యంలో పార్టీలకతీతంగా అంతాఏకమై పలు సమావేశాలు ఏర్పాటుచేసుకొని చర్చించి,విశ్లేషిస్తూ,సంఘటితమై,ఉమ్మడి లక్ష్యంతో ప్రణాళికయుతంగా ముందడుగువేస్తే బీసీలకు సామాజికన్యాయం జరిగి రాజ్యాధికారం చేపట్టే అవకాశాలు లేకపోలేవు.కావున ఆ దిశగా ప్రతి బీసీబిడ్డ పయనించాలని కోరుకుందాం.

డా.పోలం సైదులు ముదిరాజ్

# జిగేల్‌మంటున్న తెలంగాణ

విద్యుత్తు రంగంలో స్వయం సమృద్ధి రాష్ట్రాభివృద్ధికి తోడ్పడుతున్నది. సమాజంలో అత్యంత బలహీన వర్గాలను ఆదుకునేందుకు రైతుబంధు, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, అమ్మ ఒడి (కేసీఆర్ కిట్), కల్యాణలక్ష్మి, కంటివెలుగు, వృద్ధాప్య పింఛన్లు, ధరణి పోర్టల్ వంటి ఎన్నో పథకాలను బీఆర్ఎస్ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేస్తున్నది. తొమ్మిదేండ్ల పాలనలో తెలంగాణను అభివృద్ధిలో దేశంలోనే ఆదర్శ రాష్ట్రంగా నిలబెట్టిన దార్శనికుడు, పాలనాదక్షుడు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు అరువై ఏండ్ల పాటు అభివృద్ధి కుంటుపడి తెలంగాణ అత్యంత దయనీయ స్థితిలో ఉండేది. సొంత రాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం పణంగా పెట్టి, పోరాడి తెలంగాణను సాధించిన వీరుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. ఉద్యమకాలంలో తెలంగాణలోని ప్రతి గ్రామా న్ని సందర్శించి, అక్కడి ప్రజల జీవన విధానాలను, వాళ్ల ఆర్థిక స్థితిగతులను, అర్థం చేసుకొన్నారు. తెలంగాణ సాధన తర్వాత గ్రామీణ ప్రాంతాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి ప్రజల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించా రు. అప్పట్లో తెలంగాణ గ్రామీణ ప్రాంతాల్లో కరెంటు సరిగా ఉండకపోయేది. ఎప్పుడో అర్ధరాత్రి ఏ రెండు గంటలకో కరెంటు వచ్చేది. ఆ రాత్రి రైతులు పొలాల దగ్గరికి వెళ్లి మోటర్లు వేసి, పంటకు నీళ్లు పారించేవాళ్లు. వ్యవసాయాన్నే నమ్ముకొని బతికే రైతులు కరెంటు లేక చాలా ఇబ్బందులకు గురయ్యేవారు. సమైక్య పాలనలో మన నీరు, మన బొగ్గును ఇతర ప్రాంతాలకు తరలించి విద్యుత్తు ప్రాజెక్టులను నిర్మించారు. దీంతో తెలంగాణలో డిమాండ్‌కు తగ్గ విద్యుదుత్పత్తి చేసే సబ్‌స్టేషన్లు, విద్యుత్తు లైన్ల నిర్మాణం జరగలేదు.అరకొరగా, ఎప్పుడో కానీ ఒక గంట లేదా రెండు గంటలు వచ్చిపోయే కరెంటు మూలంగా మోటర్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోయేవి. దీంతో పంటలు పండక గ్రామీణ ప్రాంతాల్లో రైతుల ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉండేది. విద్యుత్ కోతలతో అటు పరిశ్రమలు మూతపడి ఎంతోమంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. చాలా మంది నగరాలకు వలస వెళ్లారు.అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్తు రంగాన్ని తొమ్మిదేండ్ల పాలనలో ప్రగతి బాటలో పరుగులు తీయించారు ముఖ్యమంత్రి కేసీఆర్. రూ. 97,321 కోట్లు ఖర్చు పెట్టి విద్యుత్తు ఉత్పత్తి, సరఫరా, పంపిణీ వ్యవస్థలను పటిష్టపరిచారు. విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని 7,778 మెగావాట్ల నుంచి 18,567 మెగావాట్లకు పెంచారు. థర్మల్ విద్యుత్తు ఉత్పత్తి సామర్థ్యాన్ని 5,156 మెగావాట్లకు, సోలార్ విద్యుత్తు ఉత్పత్తిని 5,273 మెగావాట్లకు పెంచారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన



కాకతీయ విద్యుత్తు పవర్ స్టేషన్, లోయర్ జూరాల, పులిచింతల జల విద్యుత్తు కేంద్రాలను ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తిచేసింది. కేటీపీఎస్ 7వ దశ 800 మెగావాట్ల క్రిటికల్ థర్మల్ స్టేషన్‌ను రికార్డు స్థాయిలో కేవలం 48 నెలల్లోనే పూర్తిచేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదే. అలాగే రూ. 34,400 కోట్లతో నల్గొండ జిల్లా దామరచర్లలో యాదాద్రి విద్యుత్తు పవర్ ప్లాంట్ నిర్మాణం పను లు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సంవత్సరం చివరి నాటికి మొదటి ప్లాంట్‌లో ఉత్పత్తి మొదలవుతుంది. యాదాద్రి విద్యుత్ ప్రాజెక్టు ద్వారా పది వేల మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయి.






# అంబేద్కర్, పూలే ఆశయాలే..

# మాస్టర్ కీ ఛానల్ లక్ష్యం

ఉండి మీడియా బలహీనంగా ఉంటే ప్రజాస్వామ్యానికే ప్రమాదం అని అన్నారు..మన భావం,మన ఆలోచన,మన ఆశయం ఎప్పటికి సజీవంగానే ఉంటాయన్న అంబేద్కర్ మాటలను ఎవ్వరు మరువొద్దన్నారు. మీడియా రంగం ఒక ఆశయం, ఆలోచన తో ప్రారంభమై లక్ష్యాన్ని చేరుకునే స్థితిలో ఆర్థిక వ్యవస్థ అనే చోట ఆగిపోయిందన్నారు.

రానున్న రోజుల్లో అన్ని ఛానళ్లకి ధీటుగా మాస్టర్ కీ నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాస్టర్ కీ ఛానల్ ఇంచార్జ్ హరినాథ్ గుప్తా, డైరెక్టర్ లు నేరెళ్ల కోటేశ్వరరావు,శ్యామ్ సుందర్,గురజాల శ్రీనివాస్ రావు,ఇన్పుట్ ఎడిటర్ దుర్గా ప్రసాద్, స్నేహ సంస్థల హెచ్ ఆర్ పద్మ శర్మ,బురాన్ ప్రభాకర్, డాక్టర్ ఒ. నాగేశ్వరరావు, గుంజి నరసింహ రావు, గంగయ్య, కేకేఆర్ఎం ఫౌండర్ డాక్టర్ కుసుమ భోగ







రాజు, డాక్టర్ వరప్రసాద్, భూపతి రావు, స్నేహ మ్యాక్స్ ప్రెసిడెంట్ రామకృష్ణ, స్నేహ జి. ఎం. రాముడు, షాహిపా బేగం,





చందర్ రావు, ప్రకాష్, నాగేశ్వరరావు లతో పాటు మాస్టర్ కీ ఛానల్ డైరెక్టర్ లు, షేర్ హొల్డర్ లు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కీలక సమావేశం..

(మొదటిపేజీ తరువాయి)

న్యూఢిల్లీ: ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న నేపథ్యంలో అభ్యర్థుల పేర్లను ఖరారు చేసేందుకు బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ ఆదివారం రాత్రి 8 గంటలకు సమావేశమైంది. ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్ అభ్యర్థులను ఈ సమావేశంలో ఖరారు చేయనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, జేపీ నడ్డా, అమిత్‌షా, ఇతర ఎన్నికల కమిటీ సభ్యులు ఈ సమావేశానికి హాజరయ్యారు. పార్టీ ప్రధాన కార్యాలయానికి సాయంత్ర నుంచి ఆయా రాష్ట్రాలకు చెందిన పలువురు కీలక నేతలు చేరుకున్నారు. బీజేపీ నేత, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధరా రాజే, గజేంద్ర సింగ్ షెకావత్, ప్రహ్లాద్ జోషి, కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్, భూపేంద్ర యాదవ్, కైలాష్ చైదరి తదితరులు వీరిలో ఉన్నారుకాగా, రాజస్థాన్‌లో సుమారు 60 నుంచి 70 మంది సీట్లు, ఛత్తీస్‌గఢ్‌లో 31 సీట్లకు అభ్యర్థుల ఎంపికపై ఈ సమావేశంలో చర్చిస్తారని పార్టీ వర్గాల సమాచారం. కాంగ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్‌లో పాగా వేయాలని కమలనాథులు గట్టి పట్టుదలగా ఉన్నారని చెబుతున్నారు. కాగా, అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న ఐదు రాష్ట్రాల్లోని సీట్లను ఎ,బి,సి,డి కేటగిరిలుగా బీజేపీ వర్గీకరించి వ్యూహరచన సాగిస్తోంది. బీజేపీ ప్రతిసారి గెలుస్తూ వస్తున్న సీట్లను కేటగిరి 'ఎ' గాను, గెలుపు ఓటముల మిశ్రమంగా ఉన్న సీట్లను కేటగిరి 'బి' గానూ వర్గీకరించింది. కేటగిరి 'సి'లో బలహీన మైన స్థానాలు ఉంటాయి. గత మూడు ఎన్నికల్లో బీజేపీ వరుసగా ఓడిపోతున్న నియోజకవర్గాలను కేటగిరి 'డి'గా బీజేపీ వర్గీకరిస్తోంది. ఇందుకు అనుగుణంగానే అభ్యర్థులను వ్యూహాత్మకంగా ఎంపిక చేసేందుకు పార్టీ సీఈసీ కసరత్తు చేస్తోంది.

## వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర పెంపు

న్యూఢిల్లీ : దేశవ్యాప్తంగా 19 కేజీల వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరను కేంద్రం ఆదివారం పెంచింది. వెంటనే ఈ ధరలు అమలులోకి వచ్చాయి. కమర్షియల్ సిలిండర్ కేంద్రం ఒక్కసారిగా రూ.200కుపైగా పెంచింది. ప్రతినెలా ధరల సవరణలో భాగంగా ఆదివారం వీటిని పెంచినట్లు చమురు సంస్థలు పేర్కొన్నాయి. తాజా పెంపుతో కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర గుంటూరులో రూ.1916.50కు, కృష్ణా జిల్లాలో 1888.50కు, విశాఖలో 1789కి, పశ్చిమ గోదావరిలో రూ.1912కు పెరిగింది.

## బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపు పేదలకు ఓ వరం

### బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్




బోనకల్, అక్టోబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపు పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఓ వరమని బత్తినేని ఛారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తూము రోషన్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని మేఘశ్రీ హాస్పటల్స్ నందు ప్రతి నెల మొదటి ఆదివారం బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో అమరజీవి తూము ప్రకాశరావు జ్ఞాపకార్థం నిర్వహించే బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపు విజయవంతంగా ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో చాలా మంది అనేక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు. మనం తీసుకునే ఆహారం పాటించే జీవనశైలి ఇలా కారణం ఏదైనా రకరకాల జబ్బుల బారిన పడుతున్నారన్నారు. వీటిలో ఎక్కువగా వయస్సుతో సంబంధం లేకుండా బిపి, షుగర్ సమస్యలు అత్యధిక మందిని వేధిస్తున్నాయన్నారు. బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపును రూపొందించి గత రెండున్నర ఏళ్లుగా మండల ప్రజలకు వైద్య సేవలందిస్తున్నామన్నారు. ఈ ప్రత్యేక క్యాంపు ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలని సూచించారు. ప్రముఖ జనరల్ వైద్యులు రాజ్ కుమార్, సాయి కుమార్ లు మాట్లాడుతూ.. దేశంలో 11.4 శాతం మంది షుగర్, 35.5 శాతం మంది రక్తపోటు బాధపడుతున్నారని తెలిపారు. వీటిని అదుపులో ఉంచుకోవడానికి నిత్యం మందులు వాడాల్సి ఉంటుందన్నారు. ఈ మందులు ఖర్చు నెలకు రూ.1,000 నుండి రూ.5 వేలు పైగా ఉంటుందని, ఈ ఖర్చును సామాన్య ప్రజలు భరించలేకున్నారన్నారు. ఈ నేపథ్యంలో బత్తినేని చారిటబుల్ ట్రస్ట్ బిపి, షుగర్ ప్రత్యేక క్యాంపును నిర్వహిస్తూ ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించడం అభినందనీయమన్నారు. వైద్యులు రాజ్ కుమార్, సాయి కుమార్ లు వైద్యసేవలు అందించగా, క్యాంపు నిర్వాహకులు ఆర్ఎంపిడబ్ల్యూఏ టిఎస్ జిల్లా అధ్యక్షులు బొమ్మినేని కొండలరావు, ఆకెన పవన్, సాధనపల్లి ఆమర్నాద్, యంగల గిరి లు క్యాంపును నిర్వహించారు. వీటితో పాటు కంటి వైద్యులు ఎస్ శ్రీకాంత్ కంటి పరీక్షలు నిర్వహించి, అతి తక్కువ ధరకే కళ్ళజోళ్ళు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, ఏలూరి పూర్ణ చంద్, ఆకెన వెంకటేశ్వర్లు, ఆకెన రేణుక తదితరులు పాల్గొన్నారు.

# జక్లైర్ - క్రిష్ణా నూతన రైల్వే మార్గాన్ని జాతికి అంకితం చేసిన నరేంద్ర మోదీ





హైదరాబాద్, ప్రజాపాలన ప్రతినిధి: గౌరవనీయులైన ప్రధాని మంత్రి శ్రీనరేంద్ర మోదీ, ఈరోజు అనగా అక్టోబరు 01 2023న మహబూబ్ నగర్ లో జరిగిన కార్యక్రమంలో జక్లైర్ – క్రిష్ణా ( మహబూబ్‌నగర్ – మునీరాబాద్‌లో భాగం ) మధ్య నూతన రైలు మార్గాన్ని జాతికి అంకితం చేశారు మరియు క్రిష్ణా రైల్వే స్టేషన్ నుండి కాచిగూడ వరకు (వీడియో కాన్ఫరెన్స్ ద్వారా) మొట్ట మొదటి రైలు సర్వీస్‌ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గౌరవనీయ గవర్నర్, తెలంగాణ రాష్ట్రం డా. తమిళిసై సౌందరరాజన్ బీ గౌరవనీయులైన కేంద్ర సాంస్కృతిక, పర్యాటక మరియు ఈశాన్య ప్రాంత అభివృద్ధి మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మరియు గౌరవనీయులు, కరీంనగర్ ఎంపీ శ్రీ బండి సంజయ్ పాల్గొన్నారు. వీరితోపాటు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ అరుణ్ కుమార్ జైన్, మరియు ఇతర సీనియర్ రైల్వే అధికారులు కూడా పాల్గొన్నారు.ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు తెలంగాణలోని మహబూబ్‌నగర్‌లో 13,500 కోట్ల రూపాయల కంటే ఎక్కువ విలువైన బహుళ అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి జాతికి అంకితం చేశారు. ఈ అభివృద్ధి ప్రాజెక్టులలో రోడ్డు, రైలు, పెట్రోలియం మరియు సహజ వాయువు మరియు ఉన్నత విద్య వంటి ముఖ్యమైన రంగాలు ఉన్నాయి .ఈ సంధర్భంలో శ్రీ నరేంద్ర మోదీ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ, పండుగల సీజన్ వచ్చిందని మరియు నవరాత్రి పూజ ప్రారంభానికి ముందు "నారీ శక్తి వందన్ అధినీయం" బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందడం శక్తి పూజ స్ఫూర్తిని నెలకొల్పిందని నొక్కి చెప్పారు. ఈ ప్రాంతంలో జీవితాన్ని మార్చే రైలు మరియు రోడ్డు అనుసంధాన ప్రాజెక్టులకు నేడు శంకుస్థాపన చేయడం పట్ల గౌరవనీయులైన ప్రధాన మంత్రి సంతోషం వ్యక్తం చేశారు. గౌరవనీయులైన ప్రధాన మంత్రి ఈ రాష్ట్రములో తయారయ్యే వస్తువులను ఓడరేవులకు తీసుకెళ్లేందుకు తెలంగాణ వంటి భూ–పరివేష్టిత రాష్ట్రానికి రైలు మరియు రోడ్డు అనుసంధానత ప్రాముఖ్యతను తెలియజేశారు. జక్లైర్ – క్రిష్ణా సెక్షన్ మధ్య నిర్మిస్తున్న రైల్వే లైన్ కూడా ఇక్కడి ప్రజలకు ఎంతో కీలకం కానుందని తెలిపారు . గౌరవనీయులైన ప్రధాన మంత్రి దేశంలోని అనేక కీలకమైన ఆర్థిక కారిడార్లు తెలంగాణ మీదుగా వెళ్తున్నాయని ఇవన్నీ రాష్ట్రాన్ని తూర్పు, పశ్చిమ తీరాలతో కలిపే మాధ్యమంగా మారనున్నాయని హైదరాబాద్ విశాఖపట్నం కారిడార్‌లోని సూర్యాపేట –ఖమ్మం సెక్షన్ కూడా ఇందుకు సహకరిచడంతోపాటు తూర్పు తీరానికి చేరుకోవడానికి సహాయపడుతుందని అన్నారు. అంతేకాకుండా, పరిశ్రమలు మరియు వ్యాపారాల లాజిస్టిక్స్ ఖర్చులు కూడా తగ్గుతాయని తెలిపారు .ప్రధాన మంత్రి తెలంగాణలోని పసుపు రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం జాతీయ పసుపు బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. జాతీయ పసుపు బోర్డు సరఫరా గొలుసుకు విలువ జోడింపుపై దృష్టి సారిస్తుందని రైతులకు మౌళిక సదుపాయాల మెరుగుదలకు సహాయం చేస్తుందని ఆయన నొక్కిచెప్పారు. జాతీయ పసుపు బోర్డు ఏర్పాటుపై తెలంగాణతో పాటు దేశం మొత్తం పసుపు పండించే రైతులందరికీ ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ఇంధనం మరియు ఇంధన భద్రత రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఇటీవలి పరిణామాల గురించి ప్రస్తావిస్తూ, పరిశ్రమలకే కాకుండా గృహావసరాలకు కూడా ప్రభుత్వం ఇంధనాన్ని భద్రపరిచిందని ప్రధాన మంత్రి నొక్కిచెప్పారు. 2014లో 14 కోట్లుగా ఉన్న ఎల్‌పీజీ సిలిండర్ల సంఖ్య 2023 నాటికి 32 కోట్లకు పెరిగిందని , ఇటీవల గ్యాస్ ధరలను తగ్గించడాన్ని కూడా ఆయన ఉదాహరణగా చెప్పారు. తెలంగాణలో ప్రత్యక్షంగా మరియు పరోక్షంగా వేలాది ఉద్యోగాల కల్పనకు దోహదపడే కృష్ణపట్నం – హైదరాబాద్ మధ్య మల్టీప్రొడక్ట్ పెట్రోలియం పైప్‌లైన్‌కు కూడా ఆయన శంకుస్థాపన చేశారు .ఈ సందర్భంగా గౌరవనీయులైన కేంద్ర మంత్రి శ్రీ జి. కిషన్ రెడ్డి మాట్లాడుతూ, మన గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర సారథ్యంలో భారతదేశం అభివృద్ధిలో ముందడుగు వేస్తోందన్నారు. మోడీ . గడిచిన తొమ్మిదేళ్లలో తెలంగాణ రాష్ట్రం రైల్వేలు, రోడ్డు మార్గాలు, ఆరోగ్య రంగం ఇలా వివిధ రంగాల్లో సర్వతోముఖాభివృద్ధి సాధించిందని, నేడు రూ. తెలంగాణలో 13,500 కోట్లతో ప్రారంభించడం జరిగిందని, ఇది మహబూబ్‌నగర్ మరియు నారాయణపేట జిల్లాల రహదారి మరియు రైలు అనుసంధాన్ని మెరుగుపరుస్తుందని చెప్పారు. ఇటీవల గౌరవనీయులైన ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించిన 34 వందేభారత్ రైళ్లలో 3 రైళ్లను తెలంగాణకు కేటాయించినట్లు ఆయన తెలియజేశారు .గౌరవనీయులైన ప్రధాన మంత్రి '37 కి.మీల మేర రూ. 500 కోట్లకు పైగా వ్యయంతో నిర్మించిన జక్లైర్ – క్రిష్ణా నూతన రైల్వే లైన్ ను జాతికి అంకితం చేశారు. ఈ నూతన రైలు మార్గ విభాగం నారాయణపేటలో జిల్లా ని నూతన ప్రాంతాలను మొదటిసారిగా రైల్వే మ్యాప్‌లోకి తీసుకువస్తుంది. హైదరాబాద్ ( కాచిగూడ ) – రాయచూర్ – హైదరాబాద్ ( కాచిగూడ ) మధ్య కొత్త రైలు సర్వీసు తెలంగాణలోని హైదరాబాద్, రంగారెడ్డి , మహబూబ్ నగర్ మరియు నారాయణపేట జిల్లాలను కర్ణాటకలోని రాయచూర్ జిల్లాతో కలుపుతుంది. ఈ సేవ మహబూబ్‌నగర్ మరియు నారాయణపేట జిల్లాల్లోని అనేక కొత్త ప్రాంతాలకు మొదటిసారిగా రైలు అనుసంధాన్ని అందిస్తుంది. విద్యార్థులు, రోజువారీ ప్రయాణికులు, కార్మికులు మరియు ప్రాంతంలోని స్థానిక చేనేత వస్త్ర పరిశ్రమకు ప్రయోజనం చేకూరుస్తుంది.

# దశాబ్దం నాటి ప్రజల కల నెరవేర్చిన డిప్యూటీ సీఎం

## హై లెవెల్ బ్రిడ్జి కి శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం నారాయణస్వామి

## నాలుగు మండలాల ప్రజల సమస్యను పరిష్కరించిన డిప్యూటీ సీఎం



ఎస్ఆర్ పురం ప్రజాపాలన, ప్రతినిది : ఎస్ఆర్ పురం మండలం ఉడమలకుర్తి సర్పంచ్ చిట్టి మహేష్ ఆధ్వర్యంలో ఉడమలకుర్తి గ్రామం వద్ద కుసస్థలి నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి 27 కోట్ల రూపాయలతో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ,చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రెడ్డప్ప, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానంద రెడ్డి, జిల్లా కలెక్టర్ శన్మోహన్ కలిసి ఆదివారం శంకుస్థావన చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంగా తమిళనాడు, ఆంధ్ర ప్రదేశ్ ఉన్నప్పుడు నుంచి బ్రిడ్జ్ నిర్మాణం ఒక కలగానే ఉండేది 1972 సంవత్సరంలో కుశస్థలి నదిపై అప్పటి సీఎం జలగం వెంగళరావు కృష్ణాపురం జలాశయం నిర్మించారు. గతంలో వరదలు వచ్చినప్పుడు గేట్లు ఎత్తడం ద్వారా కుశస్థలి నదిలో ప్రవాహం ఉదృతంగా ప్రవహిస్తున్నడం గతంలో చాలామంది వరకు గల్లంతయ్య వారని అన్నారు. సమితి అధ్యక్షులు అధ్యక్షుడిగా ఉన్నప్పుడు నుంచి కుశస్థలి నదిపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలని అనేక పోరాటాలు చేసామని గుర్తు తెచ్చుకున్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కుశస్థలి నది వరద ప్రభావం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించడంతో వెంటనే స్పందిస్తూ బ్రిడ్జి నిర్మాణానికి 27 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సహకారంతో నేడు భూమి పూజ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. జగనన్న ప్రభుత్వం కులం ,మతం, పార్టీలకు అతీతంగా ప్రజల అభివృద్ధి కోసమే అనేక సంక్షేమలుపథకాలు అందిస్తుందని అన్నారు. ప్రతి ఇంటినీ ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే జగనన్న ఆశయంతో దృఢసంకల్పంతోనే పనిచేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలు ఆరోగ్యంతో ఉండాలని జగనన్న సురక్ష కార్యక్రమంలో ద్వారా ప్రతి ఒక్కరికి ఉచితంగా మందులు, ఉచిత వైద్యం అందించాలని జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. అటవీ శాఖ అనుమతులు పొంది ఫారెస్ట్ లో రోడ్డు నిర్మాణం పనులు జరుగుతున్నాయి ,రోడ్డు లేని గ్రామాలను గుర్తించి రోడ్డు వేసిన ఘనత జగనన్న ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. రాష్ట్రంలోని అధిక నిధులు పొందిన రెండవ నియోజకవర్గంగా గంగాధర నెల్లూరు నియోజకవర్గ అని అన్నారు. అదేవిధంగా పాపిరెడ్డిపల్లి, పాతపాలెం కాలవ పై వంతెన నిర్మించడానికి నిధులు మంజూరు చేయడం జరిగింది. త్వరలోనే కార్యచరణ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి నయూముల్లా, జడ్పీ సీఈఓ ప్రభాకర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఉమామహేశ్వరి , ఈఈ స్టీఫెన్ జోన్స్ , డి ఈ దస్తగిరి, జడ్పీటిసి రమణ ప్రసాద్ రెడ్డి, ఎంపీపీ సరిత ,ఎంపిటిసి ఏసమ్మ, డిసిసి బ్యాంక్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యం రెడ్డి,మాజీ జడ్పీటిసి గురువారెడ్డి,మాజీ ఎంపీపీ సుగుణ రవివర్మ, కన్వీనర్ మనీ ,తాసిల్దార్ లోకనాథం పిళ్లై, ఎంపీడీవో కృష్ణయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు ,నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 17వ రోజు జగ్గంపేటలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి: కాకినాడ జిల్లా జగ్గంపేట అక్టోబర్ 1: జగ్గంపేటలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 17వ రోజు కిర్లంపూడి క్లస్టర్ కుర్ల చినబాబు ఆధ్వర్యంలో కిర్లంపూడి, జగపతినగరం, చిల్లంగి, వేలంక, సింహాద్రిపురం గ్రామాల నుంచి విచ్చేసిన టిడిపి నాయకులు దీక్షలో కూర్చున్నారు. దీక్షలకు సంఘీభావంగా విచ్చేసిన రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ దీక్షలో కూర్చున్న వారికి నల్ల కండువాలు వేశారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ గత 21 రోజులుగా ఏ కార్యక్రమం ఇస్తే ఆ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేస్తున్న నియోజకవర్గ టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అందులో భాగంగా నిన్న జ్యోతుల నవీన్ చేసిన పాదయాత్ర పాదరక్షలు లేకుండా మండుటెండలో నడిచి న్యాయ పోరాటంతో పాటు ధర్మపోరాటం చేసాడని అన్నారు. ఈ ప్రభుత్వం లోకేష్ ను కూడా అరెస్టు చేయాలని చూస్తుందని నిన్న ఢిల్లీలో 41ఏ నోటీస్ ఇచ్చి విచారణకు పిలవడం జరిగిందని కానీ హైకోర్టు లోకేష్ కు వెసులుబాటు కల్పించిందన్నారు. లేని రోడ్డుకు కేసులు పెట్టి ఏ వన్ గా చంద్రబాబును 14వ నిందితుడి లోకేష్ ను చేర్చడంఈ ప్రభుత్వం కక్ష సాధింపు చర్యల్లో బాగమేనని అన్నారు. రాబోయే ఆరు నెలలు నిత్య పోరాటంతో ముందుకెళ్లాలని నెహ్రూ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, చదరం చంటిబాబు, దాపర్తి సీతారామయ్య, కంచుమర్తి రాఘవ,ఆళ్ల నానాజీ, ఆళ్లశ్రీమన్నారాయణ, యల్లపు చిన్న, ఇంటి చల్లారావు, గండే చిన్న రాజు, గండే రామ లక్ష్మణ, ఇంటితమ్మజి , ఎస్ అప్పన్న, కాకిలేటి రాయుడు , కంద సత్య నందం, కందఅప్పన్న, దాడి గోవిందు , యడ్ల రామకృష్ణ, తూము కళ్యాణ్, కట్టు నాని బాబు, సాదే ఏసుబాబు, బొడ్డేటిలోవ, మొల్లేటి వీరబాబు, తదితరులు పాల్గొన్నారు

## రైల్వే స్టేషన్లో స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన రైల్వే సిబ్బంది. రైల్వే స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి..




తిరుపతి జిల్లా, పాకాల మండలం, అక్టోబర్ 01 (ప్రజాపాలన న్యూస్): : రైల్వేస్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని రైల్వే సూపరిండెంట్ వెంకటమని తెలిపారు. ఆదివారం స్థానిక రైల్వేస్టేషన్ దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడి సూచనలు మేరకు స్వచ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది. రైల్వే పోలీసులతో కలసి రైల్వే స్టేషన్ పరిధిలో పరిసరాలను పరిశుభ్రం చేసి, చెత్తా చెదారాన్ని తీసేసారు. అలాగే రైల్వేస్టేషన్ పరిశరాలలోని పిచ్చి మొక్కలను తొలగించి, రైల్వే ట్రాక్ పై ఉన్న చిత్తు కాగితాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో రైల్వే డాక్టర్ కావ్య, హెల్త్ ఇన్సిస్పెక్టర్ సురేష్, రిజర్వేషన్ ఇన్చార్జి నవీన్, ఆర్పీఎఫ్ లు, జీఆర్పీ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రగిరి టవర్ క్లాక్, కొంగర వారి పల్లి వద్ద 18వ రోజు రిలే నిరాహార దీక్ష...



తిరుపతి జిల్లా, చంద్రగిరి మండలం, అక్టోబర్ 01 (ప్రజాపాలన న్యూస్): ప్రపంచ దేశాలకు ఆంధ్ర రాష్ట్రాన్ని పరిచయం చేసిన దార్శనీకుడు చంద్రబాబు నాయుడు అని మాజీ మంత్రి ఎన్ అమర్నాథ రెడ్డి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టను నిరసిస్తూ గత 20 రోజులుగా నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో భాగంగా ఆదివారం నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో ముందుగా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి, నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. అదేవిధంగా చంద్రగిరి మండలం ఎం.కొంగరవారి పల్లి గ్రామ సమీపంలో జాతీయ రహదారి పక్కన ముంగిలిపుట్టు ,కొత్తపల్లి, ఎం కొంగరవారి పల్లి తదితర గ్రామాలకు చెందిన పలువురు మహిళలు, యువత ,నాయకులు "తాము సైతం చంద్రబాబు అండగా" అంటూ రిలే నిరాహార దీక్షకు పూనుకున్నారు. మాజీ మంత్రి నూతన కాలవ అమర్నాథ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తదితరులు కొంగర వారి పల్లి శిబిరంలో నిరాహార దీక్ష కొనసాగిస్తున్న వారిని కలిసి మద్దతు పలికారు. ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ 40 సంవత్సరాలు రాజకీయాల లో మచ్చలేని విధంగా ఎదిగిన చంద్రబాబును ఎలాంటి ఆధారాలు లేకుండా, అక్రమంగా అరెస్టు చేసి జైలులో పెట్టిన జగన్ అతిపెద్ద శాడిస్ట్ గా అభివర్ణించారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిన పాలనాధక్షుడిగా చంద్రబాబును కొనియాడారు. అలాంటి గొప్ప రాజనీతిజ్ఞుణ్ణి, అకారణంగా కేవలం కక్ష సాధింపులో భాగంగా అరెస్టు చేసి, వేధించటం దారుణం అన్నారు. స్వతంత్రం వచ్చిన తరువాత జగన్ లాంటి నాయకున్ని గాని, ప్రభుత్వాన్ని గాని ఇంతవరకు ఎవరూ చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు తెచ్చిన పరిశ్రమలను పనిగట్టుకుని పారదోలి యువతకు ఉపాధి లేకుండా చేసి జగన్ చరిత్ర హీనుడిగా మారారని విమర్శించారు. రాష్ట్రంలో ఉన్న యువత భవిష్యత్తును ఏం చేయదలుచుకున్నారో జగన్ అండ్ కో వైసిపి నాయకులు చెప్పాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేశారు. ప్రశ్నించిన ప్రతిపక్షంపై గత కొన్ని రోజులకు ముందు పుంగనూరు ,తంబళ్లపల్లి, మదనపల్లి తదితర ప్రాంతాలలో 500 మందికి పైగా 307 కేసులు పెట్టారని, ఇలాంటి కేసులతో ప్రతిపక్షాన్ని అణచివేయాల నుకుంటే కుదరదు అన్నారు. తాను జైలుకు వెళ్లాను కాబట్టి అందరు కూడా జైలుకు వెళ్లాల్సిందే నన్న మైండ్ సెట్ తో జగన్ రాష్ట్రంలో అరాచకాలు సృష్టిస్తున్నాడ ని చెప్పారు. నాయకుల ప్రాణాలకే రక్షణ లేని ఈ రాష్ట్రంలో సామాన్యుల మానప్రాణాలకు రక్షణ ఎక్కడ ఉంటుందో ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు. జగన్ అరాచకానికి మనసు ఒప్పుకోక వైసీపీ సర్పంచ్ లే తమ పదవులకు రాజీనామా చేస్తున్నారని తెలియజేశారు. మాజీ ఎమ్మెల్సీ దొరబాబు మాట్లాడుతూ పంది తాను బురదలో పొర్లాడి బయటికి వచ్చి ,అందరి పైన ఆ బురద విదిలించినట్లు జగన్ తాను జైలుకు వెళ్లి వచ్చి ,అందరినీ జైలుకు పంపటానికి పూనుకున్నాడని ఎద్దేవా చేశారు. ప్రజలు ఎంతో తెలివైన వారిని వైసీపీ ప్రభుత్వ అరాచకాలను ఎప్పటికప్పుడు గమనిస్తున్నారని తగిన సమయంలో వైసీపీకి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. చంద్రబాబు అరెస్టుకు టిడిపి నాయకుల కన్నా వైసిపి నాయకులే ఎక్కువగా బాధపడుతున్నారని తెలిపారు. మోత మోగించి నిరసన తెలిపే కార్యక్రమంలో టిడిపి వారు వీధులలోకి వచ్చి శబ్దాలు చేస్తే, వైసిపి వారు ఇండ్లలోనే శబ్దాలు చేశారని తెలియజేశారు. రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చిన జగన్ దగ్గరలో రాజకీయ సమాధి కావటం తధ్యమన్నారు. 40 లక్షల కోట్లను ప్రజాధనాన్ని దిగమింగి 31 కేసులలో ఏ 1 గా ఉంటూ వ్యవస్థలను మేనేజ్ చేస్తూ పది సంవత్సరాలుగా బెయిల్ పైన ఉన్న జగన్ రావణుడు కంటే ప్రమాదవైన వాడన్నరు. ఈ క్రమంలోనే పులివర్తి నాని రిలే నిరాహార దీక్షకు పూనుకున్న వారిని పేరుపేరునా పలకరించి ధన్యవాదాలు తెలిపారు. ఇదే కసితో చంద్రబాబు నాయుడు విడుదల అయ్యే వరకు, తిరిగి ముఖ్యమంత్రి పీఠం అధిష్టించే వరకు పని చేద్దామని పిలుపునిచ్చారు. అదేవిధంగా నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో నిరాహార దీక్షలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నరు.

## చంద్రగిరి నియోజకవర్గంలో దొంగలు



తిరుపతి జిల్లా, పాకాల మండలం, అక్టోబర్ 01 (ప్రజాపాలన న్యూస్): పాకాల మండలం, దామలచేరువు పంచాయతీ మండల నాయకులు, కార్యకర్తలతో, గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి రావడం జరిగింది. సుధా రెడ్డి మాట్లాడుతూ ఐకమత్యంగా పనిచేసి... రాబోయే సార్వత్రిక ఎన్నికలలో అనుకున్న లక్ష్యాన్ని సాధించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె తెలిపారు. 2024 ఎన్నికలు గత ఎన్నికల మాదిరిగా ఉండవు... అక్రమ కేసులకు భయపడకుండా నాయకుడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలి. టిడిపి కార్యకర్తలపై అక్రమ కేసులను బలాయించి ఎన్నికల సమయంలో ఇబ్బంది పెట్టడమే లక్ష్యంగా వైసీపీ ప్రభుత్వం పని చేస్తుంది. చంద్రగిరి నియోజకవర్గంలోని వైసిపి నాయకుడు కార్యకర్తల చేత పని చేయించుకుని గెలిచిన తర్వాత పక్కన పెట్టీ... మళ్లీ గెలుపు కోసం కార్యకర్తలు అందరూ కలసి కట్టుగా పనిచేయాలి అని కల్లబొల్లి మాటలు చెప్పి కార్యకర్తలను మళ్లీ మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారు. చంద్రగిరి నియోజకవర్గానికి పులివర్తి నాని ఎన్నికల ముందు మంచి నాయకుడిగా పనిచేసి... గెలిచిన తర్వాత కార్యకర్తగా పనిచేస్తాడు. ఎన్నికల ముందు పులివర్తి నానితో నడిచిన ప్రతి ఒక్కరికి పార్టీలో సముచితస్థానం ఎప్పుడు ఉంటుంది అని పులివర్తి సుధా రెడ్డి కార్యకర్తలకు భరోసా ఇచ్చారు.

## స్వచ్ఛతా హీ సేవ- ప్రారంభం

### బీజేపీ యువ మోర్చా ఉపాధ్యక్షులు కృష్ణ చైతన్య



బాపట్ల జిల్లా ప్రజపాలన అక్టోబర్ 1భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపువేరకు సేవా పక్షోత్సవాలు.. భారతీయ జనతా యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ ఆదేశాల మేరకు బీజేపీ పార్టీ బాపట్ల జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షులు బి. కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా సూర్యలంక సముద్ర తీరాన మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది, మరైన్ పోలీస్ సహకారంతో సూర్యలంక సముద్రతీరాన్ని పరిశుభ్రం చేశారు. ప్రతి ప్రభుత్వ పథకంలోనే కాదు, పౌరుల జీవన విధానంలో కూడా స్వచ్ఛత. ఒక మౌలిక సూత్రంగా మారింది. బిజెపి యువమోర్చా ఉపాధ్యక్షులు కృష్ణ చైతన్య అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ:బిజెపి ప్రభుత్వ హయాంలో దేశ ప్రధాని నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా గత తొమ్మిదేళ్లలో 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించామని, బహిరంగ మలవిసర్జన మహమ్మారి నుంచి దేశాన్ని విముక్తం చేశామని అన్నారు. "'అంత్యోదయ నుండి సర్వోదయ' భావనకు స్వచ్ఛభారత్ మిషన్ ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ.






ఇది మన నగరాలలోని అట్టడుగు, బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది. పట్టణ పేదల అభ్యున్నతి, సాధికారతకు కృషి చేసింది." అని బాపట్ల జిల్లా బిజెపి యువమోర్చా ఉపాధ్యక్షులు కృష్ణ చైతన్య తెలిపారు. స్వచ్ఛ భారత్ దివస్ ను పురస్కరించుకుని స్వచ్ఛ భారత్ మిషన్–అర్బన్, గ్రామీణ్ సంయుక్తంగా సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 23 వరకు వార్షిక స్వచ్ఛతా హీ సేవా (ఎస్ హెచ్ ఎస్) పక్షోత్సవాలను నిర్వహిస్తున్నాయి. ఇండియన్ స్వచ్ఛతా లీగ్ 2.0, సఫాయిమిత్ర సురక్షా శిబిరం, సామూహిక పరిశుభ్రతా కార్యక్రమాలు వంటి వివిధ కార్యక్రమాల ద్వారా దేశవ్యాప్తంగా కోట్లాది మంది పౌరుల భాగస్వామ్యాన్ని సమీకరించాలని ఈ పక్షోత్సవం లక్ష్యంగా పెట్టుకొని దేశమందుట స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విశ్వవిద్యాలయ విద్యార్థులు, ఎన్.సి.సి విద్యార్థులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## ఉత్సాహంగా అను మై బేబీ ద్వితీయ వార్షికోత్సవం



విజయవాడ, ప్రజాపాలన ప్రతినిధి : త్వరలో మాతృమూర్తులు కాబోతున్న మహిళామణులు ర్యాంప్ పై అదరగొట్టారు. అను మై బేబీ ద్వితీయ వార్షికోత్సవం నగరంలోని మెట్రోపాలిటన్ హెటల్లో ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ప్రముఖ సినీ హీరోయిన్ పూర్ణ ప్రధాన ఆకర్షణగా కాగా, అలనాటి కథానాయిక ఆమని ఈ కార్యక్రమానికి హాజరై అతిథుల్లో ఉత్సాహం నింపారు. అను మై బేబి హాస్పిటల్ నందు చికిత్స తీసుకున్న మహిళలు, అక్కడ పుట్టిన పిల్లలు, వారి కుటుంబసభ్యులు ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై సందడి చేశారు. వేడుకలో భాగంగా నిర్వహించిన ర్యాంప్ వాక్ లో 20 మంది గర్భిణీలు ఉత్సాహంగా పాల్గొని స్ఫూర్తినింపారు. ఈ పోటీకి పూర్ణ, ఆమనిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించి, పోటీలో పాల్గొన్న గర్భిణీలను అభినందించారు. సినీ హీరోయిన్ పూర్ణ ఈ సందర్భంగా మాట్లాడుతూ, అంతర్జాతీయ స్థాయి వసతులు, అపార అనుభవజ్ఞులైన వైద్య నిపుణులతో సేవలందిస్తున్న అను మై బేబీ వార్షికోత్సవంలో పాల్గొనడం సంతోషదాయకమన్నారు. సీనియర్ హీరోయిన్ ఆమని మాట్లాడుతూ, అను మై బేబీ వార్షికోత్సవంలో భాగంగా గర్భిణీలతో ర్యాంప్ వాక్ నిర్వహించడం వినూత్నమైన ఆలోచన అని అన్నారు. అను మై బేబీ అధినేత డాక్టర్ గాజుల రమేష్, డాక్టర్ జి.శ్రీదేవి, డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ, ప్రెగ్నెన్సీని ఒక వ్యాధిగా కాకుండా ప్రెగ్నెన్సీ, డెలివరీలను ఒక మధురమైన అనుభూతులుగా నిలపాలనే దృక్పథంతో అను మై బేబీ పనిచేస్తుందన్నారు. వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఈ నెలలో నమోదయ్యే ప్రతి కేసును వీఐపీగా పరిగణిస్తూ, ప్రత్యేక వసతులతో డెలివరీ సేవలను అందిస్తామని తెలియజేశారు. అంతేకాకుండా అన్ని సేవలను 20 శాతం ఫీజు రాయితీతో అందిస్తామని ప్రకటించారు.

# మధిర నియోజకవర్గం లోని ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు అమలు చేయాలి



మధిర రూరల్అక్టోబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటా రాంబాబు ప్రతి ఒక్క దళిత కుటుంబానికి ప్రతి ఒక్కరికి దళిత బంధు నియోజకవర్గంలో ఐదు మండలాల ప్రతి ఒక్క దళిత కుటుంబానికి దళిత బంధు ఇవ్వాలని డిమాండ్ చేశారు అదే కాకుండాసత్తుపల్లి లో మాదిరి ఐదు మండలాలకు దళిత బందు వర్తింపజేయాలిఉమ్మడి ఖమ్మం జిల్లాలో రెండు ఎస్సి నియోజక వర్గాలకు ఒకే ప్రాధాన్యత ఇవ్వాలి మధిర నియోజకవర్గంలో 60 వేలకు పైగా దళిత కుటుంబాలు లెదర్ పార్క్ కోసం దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న దళితులు రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన లెదర్ పార్క్ పై మౌనం దళిత బంధు ప్రకటన చేయకపోతే స్థానిక దళితులతో కలిసి పోరాటం సత్తుపల్లి నియోజకవర్గం మాదిరి గానే మధిర నియోజకవర్గంలోని అన్ని మండలాలకు దళిత బంధు పథకం వర్తింపజేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ కోట రాంబాబు డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ శనివారం సత్తుపల్లిలో నిర్వహించిన టిఆర్ఎస్ సభలో సత్తుపల్లి నియోజకవర్గంలోని ఐదు మండలాలకు దళిత బంధు పథకం ప్రకటించి మధిర నియోజక వర్గంలోని కేవలం బోనకల్లు మండలానికి మాత్రమే దళిత బంధు పథకం వర్తిస్తుందని ప్రకటన చేయడం కడు విచారకరం అని ఆయన విమర్శించారు . మధిర నియోజకవర్గంలో సుమారు 60 వేలకు పైగా పేద దళిత కుటుంబాలు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. గతంలో చింతకాని మండలానికి ప్రకటించి ఇప్పుడు బోనకల్లు మండలంలో ప్రకటన చేయటం హాస్యాస్పదంగా ఉందని ఆయన విమర్శించారు ముదిగొండ మధిర ఎరుపాలెం మండలంలో ఉన్న పేద దళిత వర్గాల ప్రజల అభ్యున్నతి మీకు అవసరం లేదా అని ఆయన ప్రశ్నించారు ఇప్పటికే రెండుసార్లు ప్రభుత్వం ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు నియోజక వర్గంలో దళితుల కోసం గత కాంగ్రెస్ ప్రభుత్వం 23 ఎకరాల స్థలాన్ని మడుపల్లిలో కేటాయించగా దానిలో లెదర్ పార్క్ నిర్మాణం పై ఎందుకు మౌనం వహిస్తున్నారని ఆయన ప్రశ్నించారు . దళితులను కేవలం ఓటు బ్యాంకు వాడుకోవటం కోసం మాత్రమే ఒక్కో మండలానికి వారికి నచ్చిన మండలాలకు దళిత బంధు ప్రకటిస్తున్నారని ఆయన విమర్శించారు గత 9 ఏండ్లుగా మదర్ నియోజకవర్గంలో లెదర్ పార్క్ నిర్మాణం ఏర్పాటు పై టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒక్క ప్రకటన కూడా చేయలేదని ఆయన విమర్శించారు కేవలం స్థానిక దళితులను ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటూ వారి అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు లెదర్ పార్క్ నిర్మాణం జరిగితే తమ జీవితాలు బాగుపడతాయని ఆశతో సభ్యత్వాలు చేరి దశాబ్ద కాలంగా దళిత కుటుంబాలు ఎదురు చూసి చాలామంది కమిటీ సభ్యులు చనిపోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు . ఇప్పటికీ వారి కుటుంబాలు ఆర్థికంగా ఎదుగుదల లేక అనేక అగచాట్లు పడుతున్నారని ఆయన తన విచారాన్ని వ్యక్తం చేశారు టిఆర్ఎస్ పార్టీ మదర్ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్న కమల్ రాజుకు నిజంగా స్థానిక దళితుల పట్ల వారి అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే వెంటనే నియోజకవర్గ పరిధిలో ఉన్న మిగతా మూడు మండలాలకు కూడా దళిత బంధు పథకం వర్తింప చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు లేని పక్షంలో స్థానిక దళిత కుటుంబాలతో కలిసి నియోజకవర్గ వ్యాప్తంగా పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకత్వంతో కలిసి పెద్ద ఎత్తున పోరాటాలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు

## మున్సిపాలిటీ ఆధ్వర్యంలోస్వచ్ఛత హి సేవ




మధిర అక్టోబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత భారత్ స్వచ్ఛత సేవ కార్యక్రమములో భాగముగా అక్టోబర్ 1 స్వచ్ఛత సేవా స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మునిసిపల్ కమీషనర్ రమాదేవి పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో భాగంగా చైర్ పర్సన్ కమీషనర్ చిపిరి పట్టి శ్రమదానం చేసినారు, ఈ సందర్బంగా చైర్ పర్సన్ లత మాట్లాడుతూ పరిసరాల శుభ్రత లేకుండా ప్రజలు ఆరోగ్యంగా ఉండటం సాధ్యం కాదని తెలిపారు. స్వచ్ఛతాహి కార్యక్రమం ద్వారా రోగాల వ్యాప్తిని అరికట్టవచ్చని చెప్పారు. పరిశుభ్రత కోసం శ్రమదానం చేద్దాం, పరిసరాలు శుభ్రంగా ఉంచుకుందాము అన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ బిక్కి అనిత , 14 వ కౌన్సిలర్ వంకాయలపాటి నాగేశ్వరరావు రైతు సొసైటీ చైర్మన్ బిక్కి ప్రసాద్ , కపిలవాయి జగన్మోహన్ రావు , మున్సిపల్ మేనేజర్, వార్డు ఇన్చార్జులు, ఆర్పీలు, అంగన్వాడీ టీచర్లు,తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా శ్రమదానం చేసిన సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ



మధిర రూరల్ అక్టోబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి మండలం పరిధిలో ఆత్కూరు గ్రామం లో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ పిలుపు మేరకు గ్రామ ప్రజలు శ్రమదానం లో పాల్గొన్ని తమ ప్రాంతాలను పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది.స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా ప్రతిజ్ఞ చేయించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ లో గ్రామని శుభ్రంగా ఉంచుతాము అని తడి చెత్త పొడి చెత్త వేరు చేసి పంచాయతీ ట్రాక్టర్ కి అందిస్తామని మరుగుదొడ్లను ఉపయోగిస్తామని గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు.సర్పంచ్ అబ్బూరి సంధ్యా రామకృష్ణ గ్రామ ప్రజలు సమస్యలను తెలుసుకుంటూ ప్రతి ఒక్కరిని చిరునవ్వు తో పలకరిస్తూ సమస్యలు తీరుస్తాను అని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కంభంపాటి చిట్టి బాబు డీలర్ మీనుగు శంకర్ పంచాయతీలి లికార్యదర్శి కిరణ్ కుమార్ పంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆరుట్ల గ్రామానికి వన్నె తెచ్చిన యువతను సన్మానించిన సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

ఇబ్రహీంపట్నం అక్టోబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి : జూనియర్ లైన్ మాన్ (జే ఎల్ ఎం) గా ఉద్యోగం పొందిన చిందం శేకర్ కి వెటర్నరీ డాక్టర్ కోర్సులో ఉచిత సీటు పొందిన ఆనంద్ కుమార్ కి సర్పంచ్ ఆద్వర్యంలో సన్మాన%శీ% ఆరుట్ల గ్రామానికి చెందిన రైతు చిందం కొమురయ్య కుమారుడు చిందం శేఖర్ఎలక్ట్రిక్ డిపార్ట్మెంట్లో లైన్మెన్ గా ఉద్యోగం పొందినందున గ్రామ పెద్దలు సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ,అలాగే ఆరుట్ల మాజీ సర్పంచ్ మోహన్ నాయక్ కుమారుడు ఆనంద్ కుమార్ వెటర్నరీ డాక్టర్ కోర్సులో ఉచిత సీటు పొందినందున ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లిఉప సర్పంచ్ జంగయ్య గౌడ్, వార్డు సభ్యులు పంబాల శివకుమార్ , గొర్రెల మేకల పెంపకదారుల సొసైటీ చైర్మన్ మరియు సెక్రెటరీ చిందం జంగయ్య, బైకని మహేందర్ యాదవ్, గ్రామ పెద్దలు గుడిమల్లి చంద్రయ్య, సాతిరి ఏళ్లేశ , ఏటీఎం జంగయ్య, ఎన్నిదుల సురేష్, మోహన్ నాయక్, లక్ష్మా నాయక్, చిందం కృష్ణ, వస్పరి కుమార్, సుంకరి ప్రవీణ్ కుమార్, అనిల్ రాజు, మధు సూదన్ రెడ్డి, చిందం శ్రీను, నిట్టు వెంకటేష్, రావుల బాలరాజు, చిందం దినేష్ లు ఉన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా పాదయాత్ర



ఎర్రుపాలెం, అక్టోబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి ఎర్రిపాలెం మండలం జమలాపురం గ్రామంలో చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఆయనపై పెట్టిన కేసులు వెంటనే రద్దు చేయాలంటూ ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం మర్సుమల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు, మహిళలు,అభిమానులు పెద్ద ఎత్తున జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం వరకు పాదయాత్ర చేశారు. సైకో పోవాలి,సైకిల్ రావాలి, చంద్రబాబు నాయకత్వం వర్ధిల్లాలి, ఎన్టీఆర్ అమర్ హై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.వారికి ఎర్రుపాలెం మండల పార్టీ అధ్యక్షుడు దోమందుల సామేలు ఆధ్వర్యంలో మండల తెలుగుదేశం నాయకులు,జమలాపురం గ్రామ తెలుగుదేశం కార్యకర్తలు సంఘీభావం తెలిపి వారికి మంచి నీరు,ఫలహారంలు అందించారు. ఈ కార్యక్రమంలో మురు సుమల్లి గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు గురజాల శ్రీనివాసరావు,మోతల వెంకట సుబ్బారావు, కళ్యాణం సాంబశివరావు, గొల్లపూడి సాయిరాం, బోజెండ్ల కోటేశ్వరరావు, బోయపాటి పెద్దబ్బాయి, జవ్వాది శివ,కిలారు మల్లేశ్వరి,భోజళ్ళ లక్ష్మి, సిరివల్ల వెంకట కోటేశ్వరరావు,సగ్గుర్తి మురళి,వాసిరెడ్డి శివకుమారి,దోమందుల ఎలిజిబెత్ రాణి, వీరమాచినేని వెంకట కృష్ణారావు,నన్నపనేని రామారావు,ఎర్రగుంట శ్రీనివాసరావు,రాజా,ఎల్ పూర్ణ చంద్రారెడ్డి, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నాదెండ్లకు ఘన నివాళులర్పించిన సిపిఐ నాయకులు



బోనకల్, అక్టోబర్ 1 ప్రజా పాలన ప్రతినిధి: సంఘ సేవకుడు, ప్రముఖ వైద్యుడు నాదెడ్ల కిషోర్ కుమార్ కు సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సీపీఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు పూలమాలలు వేసి ఆదివారం నివాళు లర్పించారు. ఇటీవలకిషోర్ కుమార్ అనారోగ్యంతో మృతి చెందారు ఆయన సంస్కరణ సభను మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... మండల కేంద్రమైన బోనకల్లో ఆర్ఎంపి వైద్యునిగా అందరికీ సుపరచిరపరిచితుడని, 40 ఏళ్ల నుంచి బోనకల్ ప్రాంతంలో వైద్య వృత్తిని కొనసాగిస్తూ వచ్చారన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సుపచిరపరిచితుడైన డాక్టర్ కిషోర్ సామాజిక సేవలోనూ ముందు వరుసలో నిలిచే వారన్నారు. డబ్బుల గురించి ఆలోచించకుండా వైద్యం అందించడానికే తొలి ప్రాధాన్యతనిచ్చేవారని, బహుశా ఈ ప్రాంతంలో ఆయన వైద్య సాయం పొందని వారు లేరంటే అతిశయోక్తి కాదన్నారు. నాదెండ్ల కిషోర్ కుమార్ ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి వైద్య సాయం అందించారన్నారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా పలు కార్యక్రమాలను నిర్వహించే వారని, బోనకల్ లో రెండేళ్ల నుంచి కిషోర్ కుమార్ సతీమణి జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించి మందులు పంపిణీ చేశారన్నారు. దశాబ్ద కాలం పాటు పాత్రికేయ వృత్తిలో కూడా కొనసాగారన్నారు. సేవాభావం కలిగిన కిషోర్ కు క్యాన్సర్ వ్యాధి సోకి మరణించడం అత్యంత బాధాకరమైన విషయమన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఆకిన పవన్, బీసీ హక్కుల సాధన సమితి మండల కన్వీనర్ పైడిపల్లి నాగరాజు తదితరులు ఉన్నారు.

## అన్నారుగూడెంలో ఘనంగా భవిష్య జన్మదిన వేడుకలు..




తల్లాడ, అక్టోబర్ 1 (ప్రజా పాలన న్యూస్):లయన్స్ క్లబ్ ప్రతినిధి, మారెళ్ల వెంకటేశ్వరరావు, మణి దంపతుల మనువరాలు, వంశీకృష్ణ, రష్మిత దంపతుల కుమార్తె భవిష్య జన్మదిన వేడుకలను శనివారం రాత్రి అన్నారుగూడెం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మారెళ్ల మమత ఆ చిన్నారితో కేక్ కట్ చేయించి మిఠాయిలు పంపిణీ చేశారు. మారెళ్ళ వెంకటేశ్వరరావు అందించిన సుమారు 10వేలు విలువచేసే దుస్తులను గ్రామ సేవకులకు పంపిణీ చేశారు. సర్పంచ్ మాట్లాడుతూ చిన్నారి బర్త్డే సందర్భంగా దుస్తులు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. లయన్స్ క్లబ్ వారు కూడా మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి, సెక్రటరీ నంబూరి కనకదుర్గ ప్రసాద్, ట్రెజరర్ బెల్లంకొండ ఆంజనేయులు, పూర్వపు అధ్యక్షులు పులబాల వెంకటేశ్వరావు, యచవరపు వెంకటరెడ్డి, శీలం వెంకటరెడ్డి, కటికీ వెంకటేశ్వర్లు, దగ్గుల ప్రభాకర్ రెడ్డి, పొట్టేటీ అంకిరెడ్డి .కోడూరి రాము పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో స్వచ్ఛత కార్యక్రమం..




తల్లాడ, అక్టోబర్ 1 (ప్రజాపాలన న్యూస్):తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఆదివారం శ్రవదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమత, సెక్రెటరీ పోరళ్ళ వేణు చేతులమీదగా ప్రారంభించారు. అనంతరం గ్రామంలో చెత్తాచెదారం లేకుండా వీధులన్ని శుభ్రంచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్టోబర్ ఒకటో తేదీ లో స్వచ్ఛత కార్యక్రమములో భాగంగా గ్రామాన్ని శుభ్రంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ హుస్సేన్, వార్డు సభ్యులు, అంగన్వాడీ టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ ఇబ్రహీంపట్నం నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ నియమితులైన పి.మహేష్ మహారాజ్



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 1 ప్రజాపాలన ప్రతినిధి: మహేష్ మహారాజ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో నియోజకవర్గ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించిన మాజీ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్న కి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ప్రీతం అన్నకి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శులు భూపతి గళ్ళ మహిపాల్ అన్న గారికి, చిలుక మధుసూదన్ రెడ్డి అన్న కి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గురునాథ్ రెడ్డి అన్నగారికి, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు పెంటయ్య కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీలో రాజకీయ రంగ ప్రవేశం ప్రారంభం మొదలైంది ఇకనుంచి కాంగ్రెస్ పార్టీని నియోజకవర్గంలోని ప్రతి గ్రామ స్థాయి లో ముందుకు తీసుకపోవాడానికి తన వంతు కృషి చేస్తూ పార్టీ గెలుపు కోసం నిరంతరం కష్టపడుతానని తెలిపారు.

## ఆశా వర్కర్ల సమ్మె డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి

**యూనియన్ జిల్లా అధ్యక్షురాలు స్వరూప**




ఆసిఫాబాద్ జిల్లా అక్టోబర్ 1 (ప్రజాపాలన,ప్రతినిధి) : ఆశ వర్కర్ల న్యాయమైన సమ్మె డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు స్వరూప డిమాండ్ చేశారు. ఆదివారం కలెక్టరేట్ ఎదుట చేపడుతున్న సమ్మె 7వ రోజు ఆశా వర్కర్లు సమ్మెలో “కళ్ళకు గంతలతో” నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్వరూప మాట్లాడుతూ కరోనా కష్ట కాలంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా సేవలందించిన ఆశ వర్కర్లను డబ్ల్యూహెచ్ఓ గుర్తించి “గ్లోబల్ హెల్త్ లీడర్స్” అని అవార్డును ఇచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆశాలతో వెట్టి చాకిరి చేయించు కుంటున్నారని, కానీ వారి సమస్యలు గుర్తించి పరిష్కరించడం లేదన్నారు. ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ 18 వేలు ఇవ్వాలని, ఈఎస్ఐ, పిఎఫ్, పెన్షన్ ఇన్సూరెన్స్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఇవ్వాలని అన్నారు. ఆశ యూనియన్ రాష్ట్ర నాయకులతో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి డిమాండ్లను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో మరింత ఉద్రుక్తం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు లలిత, సురేఖ,శకుంతల, కవిత, వాణి, యశోద, సుమిత్ర,తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మర్రి నిరంజన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం అక్టోబర్ తేదీ 1 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మంచాల మండల్ దాద్ పల్లి గ్రామానికి చెందిన నార్సింగ్ గణేష్ గౌడ్ %ా%'/, కిష్టయ్య గౌడ్ గారికి భువనగిరి పార్లమెంటు సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ఈ రోజు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి 27000/- రూపాయల చెక్కును అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జాటోత్ రాజు నాయక్, దాద్ పల్లి ఉపసర్పంచ్ నార్సింగ్ శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

# సినిమా స్పాట్

## యాక్షన్ ప్యాకేడ్ గా శివ రాజ్ కుమార్ "ఘోస్ట్" ట్రైలర్




కన్నడ సీనియర్ స్టార్ హీరో శివ రాజ్ కుమార్ హీరోగా దర్శకుడు శ్రీని కాంబినేషన్ లో తెరకెక్కించిన లేటెస్ట్ సాలిడ్ గ్యాంగ్ స్టర్ యాక్షన్ డ్రామా చిత్రమే " ఘోస్ట్". మరి ఎప్పటి నుంచో రిలీజ్ కి రావాల్సిన ఈ చిత్రం అయితే మేకర్స్ ఇప్పుడు రిలీజ్ ని దసరా కి ఫిక్స్ చేశారు. ఇక ఈ సినిమా నుంచి ఇప్పుడు మేకర్స్ అవైటెడ్ ట్రైలర్ ని పాన్ ఇండియా భాషల్లో రిలీజ్ చేయించారు. మరి తెలుగు వెర్షన్ లో అయితే దర్శక దిగ్గజం ఎస్ ఎస్ రాజమౌళి చేతులు మీదుగా లాంచ్ చేసిన ఈ ట్రైలర్ అయితే ఇంట్రెస్టింగ్ గా పవర్ ఫుల్ యాక్షన్ ప్యాకెడ్ గా ఉందని చెప్పాలి. దర్శకుడు శ్రీని శివ రాజ్ కుమార్ పాత్రని బాగా ఎలివేట్ చేసే ప్రయత్నం అయితే ఇందులో చేసాడు. మెయిన్ గా ఇందులో యాక్షన్ ఎపిసోడ్స్ మాత్రం స్టన్నింగ్ గా ఉన్నాయని చెప్పొచ్చు. అలాగే యంగ్ వెర్షన్ లో ఉన్న శివ రాజ్ కుమార్ లుక్స్ ని కూడా మేకర్స్ చూపించారు. అలాగే సంగీత దర్శకుడు అర్జున్ జన్య కూడా తన స్కోర్ తో సాలిడ్ వర్క్ ని అందించాడు. మరి ఈ అక్టోబర్ 19న రిలీజ్ అయ్యే ఈ చిత్రం ఎంతవరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

## వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా "వాల్తేరు వీరయ్య"





మెగాస్టార్ చిరంజీవి ప్రధాన పాత్రలో, డైరెక్టర్ బాబీ దర్శకత్వంలో తెరకెక్కిన ఔట్ అండ్ ఔట్ మాస్ యాక్షన్ ఎంటర్టైనర్ వాల్తేరు వీరయ్య. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంది. బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టి సెన్సేషన్ సృష్టించిన సంగతి అందరికీ తెలిసిందే. ఈ సినిమా ఇప్పుడు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ గా బుల్లితెర ప్రేక్షకులను అలరించడానికి రెడీ అయిపోయింది. ఈ చిత్రం ఈ దసరా పండుగ సందర్భంగా జెమిని టీవీ ఛానల్ లో ప్రసారం కానుంది.అయితే ఇంకా డేట్ అండ్ టైమ్ ను ప్రకటించలేదు. శృతి హాసన్ హీరోయిన్ గా నటించిన ఈ చిత్రం లో రవితేజ, కేథరిన్ థెరిస్సా, ప్రకాష్ రాజ్, బాబీ సింహ తదితరులు కీలక పాత్రల్లో నటించారు. రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందించిన ఈ చిత్రం ను మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నిర్మించారు. ఈ చిత్రం బుల్లితెర పై ఎలాంటి రెస్పాన్స్ ను సొంతం చేసుకుంటుందో చూడాలి.

## ఈషారెబ్బా అవకాశాలు కావాలనే కాలదన్నింది!



తెలుగమ్మాయి ఈషారెబ్బా కెరీర్ జర్నీ ఎలా ఉందో తెలిసిందే. నటిగా చాలా సినిమాలు చేసింది. కానీ అరవింద సమేత వీరరాఘవ లాంటి పెద్ద సినిమా పడే సరికి అమ్మడికి మంచి పేరొచ్చింది. హీరోయిన్ ఛాన్స్ కాకపోయినా కీలక పాత్ర ఈషారెబ్బాకి మంచి ఐడెంటిటీని తీసుకొచ్చింది. సవ్యసాచి మోస్ట్ ఎలిజిబు ల్ బ్యాచ్ లర్ లాంటి సినిమాల్లో చిన్న రోల్స్ కి పరిమితమైన అరవింద సమేతలో రోల్ తో మాత్రం ప్రత్యేకంగా ఫోకస్ అయింది. అలాగే కోలీవుడ్ లోనూ రెండు..మూడు సినిమాలు చేసింది. ప్రస్తుతం సుధీర్ బాబు హీరోగా నటిస్తోన్న మామా మశ్చింద్రలో నటిస్తోంది. ఇది గాక కొన్ని కొత్త అవకాశాలు చేతిలో ఉన్నట్లు తెలుస్తోంది. అయితే కెరీర్ ప్రారంభించి పదేళ్లు అయినా అనుకున్నంత బిజీ కాలేదు. తాజాగా ఇలా ఖాళీగా ఉండటానికి ఓ కారణం కూడా వెలుగులోకి వచ్చింది. ఈ విషయాన్ని ఆమె స్వయంగా వెల్లడించింది. అరవింద సమేత తర్వాత అదే తరహా పాత్రలు చాలా సినిమాల్లో వచ్చాయట. కానీ తానే నచ్చక నటించలేదుట. ఒకే రకమైన పాత్రలు చేస్తే కొత్తదనం ఉండదని భావించి వచ్చిన అవకాశాలు వదులుకున్నట్లు తెలిపింది. మూస పాత్రలు చేయడం అంటే తొలి నుంచి నచ్చదట. ఏ పాత్ర చేసినా అందులో కొత్తదనం కోరుకుంటానని.. అలాంటి ఆఫర్లు వచ్చినప్పుడు ఎలాంటి సినిమా అనేది ఆలోచించకుండా సైన్ చేస్తుందిట. ప్రస్తుతం విక్రమ్ ప్రభుతో ఓ సినిమా చేస్తుందిట. ఇందులో తన పాత్ర డిఫరెంట్ గా ఉంటుంది...ప్రేక్షకులకు నచ్చుతుందని ధీమా వ్యక్తం చేసింది. అలాగే తెలుగులో దయా-2 అనే ఓ సిరీస్ లో నటించాల్సి ఉందిట. ఇక మామా మశ్చింద్రలో హీరోయిన్ గా ఎవరైతే బాగుంటుంది అనుకుంటోన్న సమయంలో ఈషా అయితే బాగుంటుందని సుదీర్ బాబు ఈ పాత్రకు తనని రిఫర్ చేసారుట. అలా ఈ సినిమాలో అమ్మడు అవకాశం అందుకున్నట్లు తెలుస్తోంది.

## టైగర్ నాగేశ్వరరావు.. రేణు దేశాయ్ క్యారెక్టర్ అసలు కథ!




మాస్ మహారాజా రవితేజ కెరీర్ లోనే బిగ్ బడ్జెట్ మూవీ గా రాబోతున్న సినిమా టైగర్ నాగేశ్వరరావు. స్టువర్టుపురం గజదొంగ నాగేశ్వరరావు జీవిత ఆధారంగా ఈ సినిమాను దర్శకుడు వంశీ తెరపైకి తీసుకు వస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన పోస్టర్స్ టీజర్ సినిమాపై పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేశాయి. తప్పకుండా సినిమా బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అవుతుంది అని చిత్ర యూనిట్ భారీగానే ఖర్చు చేసింది. పాన్ ఇండియా రేంజ్ లో క్లిక్ అవుతుందని నమ్మకంతో కనిపిస్తున్నారు. అంతేకాకుండా ఈ సినిమాకు సంబంధించిన పోస్టర్స్ కూడా ఒక స్పెషల్ బజ్ అయితే క్రియేట్ చేస్తున్నాయి. ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్ గా నుపూర్ సనోన్ నటించిన విషయం తెలిసిందే. ఇక సీనియర్ నటిమని రేణు దేశాయ్ ఒక ప్రత్యేకమైన పాత్రలో కనిపించబోతున్నారు. ఇక సంబంధించిన ఒక స్పెషల్ పోస్టర్ను కూడా నేడు విడుదల చేశారు. ఇందులో రేణు దేశాయ్ హేమలత లవణం అనే పాత్రలో కనిపించబోతున్నారు. ఒక చంటి పాపను తన ఒడిలో పెట్టుకుని ఉన్న స్టిల్ను ఈ పోస్టర్ లో హైలెట్ చేశారు. అయితే ఇందులో ఆమె పాత్రకు సంబంధించిన అనేక రకాల అంశాల్లో ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. టైగర్ నాగేశ్వరరావు నిజజీవితంలో అయితే హేమలత లవణం అనే పాత్ర నిజంగానే ఉంది. నాస్తిక సమాజానికి చెందిన కొందరు అప్పట్లో స్టువర్టుపురం దొంగలలో మార్పు తీసుకురావడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. ఇక అందులో హేమలత లవణం కూడా ఆమె భర్తతో కలిసి వారిని మంచి దారిలో పెట్టారు. అయితే టైగర్ నాగేశ్వరరావు కూడా ఆమె మార్చడానికి ప్రయత్నాలు చేశారు. అదే పాత్రలో ఆమె ఇప్పుడు ఈ సినిమాలో కనిపించబోతున్నారు. అయితే నిజానికి టైగర్ నాగేశ్వరరావు, హేమలత లవణం మాట మొదట విన్నప్పటికీ ఆ తర్వాత అయితే వినకుండా మళ్ళీ దొంగ గానే కొనసాగాడు. అనంతరం పోలీసుల ఎన్కౌంటర్లో చనిపోయాడు. మరి ఈ సినిమాలో హేమలత లవణం పాత్రను అలాగే చూపిస్తారా? లేదంటే మరొక కోణంలో చూపిస్తారా అనేది విడుదల తర్వాత తెలుస్తుంది. అలాగే ఈ సినిమాతో రేణు దేశాయ్ క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా మరిన్ని అవకాశాలు అందుకుంటుందో లేదో చూడాలి.

## ఓల్డ్ సిటీలో కబాబ్ లు కుమ్మేస్తుందిట!




సెలబ్రిటీ వరల్డ్ లోకి అడుగు పెడితే నోరు కట్టేకోవాల్సిందే. హీరోయిన్ లుక్ మెయింటెన్ చేయాలంటే? తినుబండారాలకు దూరంగా..ఫిట్ నెస్ కి చాలా దగ్గరగా ఉండాలి. నిత్యం యోగా..జిమ్ అంటూ ఆకర్షించే స్కిన్ టోన్ మెయింటెన్ చేయాలి. అందుకు తప్పనిసరిగా డైట్ ఫాలో అవ్వాల్సిందే. న్యూట్రీషన్లు ..డైటీషియన్లు ఏది సూచిస్తే అదే తినాలి. ఆ రకంగా పరిమితంగానే ఆహారం తీసుకోవాల్సి ఉంటుంది. ఈ విషయంలో ఫుడీలు ఎంత ఫీల్ అవుతారో చెప్పక్కర్లేదు. ప్రభాస్..ఎన్టీఆర్ లే అందుకు మంచి ఉదాహరణ. ఇద్దరు మంచి ఫుడ్ ప్రియులు. కానీ హీరోలయ్యారు కాబట్టి ఇష్టమైన వంటకాలకు దూరంగా ఉండాల్సి వస్తోంది. ఈ జాబితాలో చాలా మంది హీరోయిన్లు కూడా ఉన్నారు. తాజాగా బాలీవుడ్ బ్యూటీ సయి మంజ్రేకర్ కూడా ఆ కోవకు చెందిన నటే. మేజర్ గని లాంటి చిత్రాల్లో నటించిన అమ్మడు తెలుగు ప్రేక్షకులకు సుపరిచితమే. మహేష్ మంజ్రేకర్-మేధా మంజ్రేకర్ వారసురాలిగా తెరంగేట్రం చేసిన అమ్మడు ఇటీవల రిలీజ్ అయిన స్కందలోనూ నటించిన సంగతి తెలిసిందే. అటు బాలీవుడ్ సినిమాలతోనూ బిజీగా ఉంది. ఈ బ్యూటీ కూడా మంచి ఫుడీ. ఫాస్ట్ ఫుడ్ చూస్తే తినకుండా ఉండలేదుట. నోరు కట్టుకోవడం చాలా కష్టమంటోంది. మోదక్..గులాబ్ జామున్...రసగుల్లా లాంటివి చూస్తే నోరు ఊరుకోదుట. డైటింగ్ వల్ల ఇప్పుడు నోరు కట్టేసుకుందిట. అయితే పండగలు.. పుట్టిన రోజులు వస్తే మాత్రం ఒట్టు తీసి గట్టున పెడుతుందిట. ఫుల్లుగా తనకు ఇష్టమైనవి అన్నీ కడుపునిండా లాగించేస్తుందిట. ఇక హైదరాబాద్ ఎప్పుడూ వచ్చిన పప్పు టమోటో..గోంగూర పచ్చడి అస్సలు మిస్ అవుదుట. ఇక నాన్ వెజ్ లో కాబాబ్ లు చూస్తే క్షమించిందట. ప్రత్యేకంగా ఓల్డ్ సిటీ వెళ్లి మరీ తింటుందిట. అక్కడ ఎన్ని రకాల కబాబ్ లు అందుబా టులో ఉంటే అన్నింటిని లాగించేస్తుందిట. ఇండియాలోనే కబాబ్ లకు ఆ ప్లేస్ చాలా స్పెషల్ అంటోంది. అక్కడున్నంత టేస్ట్ ఇంకెక్కడా రాదు. అక్కడికి వెళ్లడం కూడా పెద్ద ఇబ్బంది కాదు అంటోంది.

## "భగవంత్ కేసరి" రెండో సాంగ్ డేట్ ఫిక్స్!




నందమూరి నటసింహం నందమూరి బాలకృష్ణ హీరోగా కాజల్ అగర్వాల్ హీరోయిన్ గా దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న లేటెస్ట్ చిత్రం "భగవంత్ కేసరి" కోసం అందరికీ తెలిసిందే. మరి ఈ చిత్రం ఇప్పుడు షూటింగ్ కంప్లీట్ చేసుకొని రిలీజ్ కి సన్నద్ధం అవుతుండగా మేకర్స్ ఆల్రెడీ ఓ సాంగ్ ని లాంచ్ చేశారు. ఇక ఇపుడు ఈ చిత్రం నుంచి రెండో సాంగ్ ని లాంచ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు.మరి ఉయ్యాలో ఉయ్యాలా అంటూ సాగే ఈ సాంగ్ పై ఓ బ్యూటిఫుల్ పోస్టర్ ని మేకర్స్ అయితే ఇప్పుడు లాంచ్ చేశారు. ఇందులో బాలయ్య తన పక్కన ఓ చిన్నారి కనిపిస్తున్నారు. ఇక దీనితో ఈ సాంగ్ ని అయితే ఈ అక్టోబర్ 4న రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. థమన్ సంగీతం అందించిన ఈ సాంగ్ ఎలా ఉంటుందో చూడాలి మరి. ఇక ఈ చిత్రానికి షైన్ స్క్రీన్ సినిమాస్ వారు నిర్మాణం వహించగా ఈ అక్టోబర్ 19న చిత్రం రిలీజ్ కాబోతుంది.



Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2/29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989